




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 288, పేజీలు - 08








ఆదివారం, ఏప్రిల్ 5, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD


# బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి

## - బాసర ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు

**- సోమవారం పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన**
**- భవిష్యత్ అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండాలని సూచన**
**- ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించాలన్న సీఎం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర జ్ఞాన సరస్వతి ఆలయ రూపురేఖలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్షించారు. సుమారు రూ. 225 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని, పనులన్నీ అత్యంత అద్భుతంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని సూచించారు.

**- పర్యావరణహిత క్షేత్రంగా బాసర**

ఈ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా బాసరను ఒక ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, పర్యావరణహిత క్షేత్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాల్లో కేవలం ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే అనుమతించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు, అధునాతన క్యూ కాంప్లెక్స్‌లు, ఘాట్‌ల విస్తరణ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఆలయ పవిత్రతను కాపాడే విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిబంధనలను కఠినతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

**- గోదావరి పుష్కరాల నాటికి ఈ పనులన్నీ పూర్తి**

ఆధ్యాత్మిక క్షేత్రాల్లో రాజకీయాలకు తావులేకుండా తిరుమల తరహాలో కఠిన నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, భక్తులకు పూర్తి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ఈ పనులన్నీ పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.

**- సోమవారం పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన**

ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసరలో పర్యటించి, ఈ భారీ అభివృద్ధి పనులకు అధికారికంగా శంకుస్థాపన చేయనున్నారు. రూ. 225 కోట్లతో ప్రారంభమయ్యే ఈ పనుల ద్వారా ఆలయ గర్భాలయం, రాజగోపురాలు, మడ వీధులు మరియు భక్తుల వసతి సౌకర్యాలను అత్యాధునికంగా అభివృద్ధి చేయనున్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయ కారిడార్‌ను పర్యాటక హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టింది.

# గాయపడిన సింహం మరింత ప్రమాదకరం

## - కేజ్రీవాల్‌కు రాఘవ్ చద్దా డైరక్ట్ వార్నింగ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో కీలక నేతగా, అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాకు, పార్టీ నాయకత్వానికి మధ్య విభేదాలు ఇప్పుడు బహిరంగమయ్యాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలపై చద్దా ఓ ప్రకటనచేశారు. తనపై ఒక పథకం ప్రకారం స్క్రిప్టెడ్ క్యాంపెయిన్ జరుగుతోందని విమర్శించారు. రాఘవ్ చద్దాను రాజ్యసభలో ఆప్ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకోవడంతో ఈ వివాదం ముదిరింది. ఆయన స్థానంలో అశోక్ కుమార్ మిట్టల్‌ను నియమించిన పార్టీ, రాజ్యసభ సెక్రటేరియట్‌కు ఒక లేఖ రాస్తూ ఆప్ కోటాలో రాఘవ్ చద్దాకు మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని కోరింది. దీనిపై చద్దా స్పందిస్తూ, నన్ను నిశ్శబ్దంగా ఉంచగలరేమో కానీ, ఓడించలేరు అంటూ ఒక వీడియో విడుదల చేశారు. తాను ప్రజా సమస్యలను లేవనెత్తుతుంటే పార్టీ ఎందుకు అడ్డుకుంటోందని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా తనపై వస్తున్న మూడు ప్రధాన ఆరోపణలను చద్దా కొట్టిపారేశారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పుడు తాను సభలోనే కూర్చుంటున్నానన్నది పచ్చి అబద్ధమని, సీసీటీవీ ఫుటేజ్ చూస్తే నిజం తెలుస్తుందని సవాల్ చేశారు. అలాగే, ప్రధాన ఎన్నికల కమిషనర్ తొలగింపు పిటిషన్‌పై సంతకం చేయలేదన్న

2లో..

# బీఆర్ఎస్ వ్యూహాత్మక విజయం

## - కాంగ్రెస్ బహిష్కరణతో గులాబీ జెండా రెపరెపలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మున్సిపల్ ఎన్నికల పోరులో గులాబీ జెండా రెపరెపలాడింది. రంగారెడ్డి జిల్లాలోని వ్యూహాత్మకమైన ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీతో పాటు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. రాజకీయ చదరంగంలో ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ, వ్యూహాత్మక భాగస్వామ్యాలతో మున్సిపల్ పీఠాలను దక్కించుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠంపై బీఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. మున్సిపల్ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి ఘన విజయం సాధించారు. అయితే ఇక్కడ విశేషం ఏమిటంటే.. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల దక్కించుకోవడం. బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య కుదిరిన ఈ అనూహ్య సమీకరణంతో మున్సిపాలిటీ బీఆర్ఎస్ వశమైంది. కాంగ్రెస్ బలంగా ఉన్నప్పటికీ, చివరి నిమిషంలో బీఆర్ఎస్ వేసిన ఎత్తుగడల ముందు ఆ పార్టీ నిలబడలేకపోయింది.

**- క్యాంప్ రాజకీయాలు..**
**కాంగ్రెస్ బహిష్కరణ!**

మున్సిపల్ ఎన్నికల వేళ ఇబ్రహీంపట్నంలో రాజకీయం వేడెక్కింది. బీఆర్ఎస్ ఏకంగా 55 రోజుల పాటు తమ కౌన్సిలర్లను క్యాంప్‌కు తరలించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అంతేకాకుండా, కొందరు కౌన్సిలర్లపై కోర్టులో కేసులు ఉన్నాయని, వారితో ఎన్నిక నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల తీరుకు నిరసనగా కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తిగా బహిష్కరించారు. దీంతో బీఆర్ఎస్ గెలుపు ఏకపక్షంగా ముగిసింది.

**- క్యాతనపల్లిలోనూ గులాబీ జెండా..**
**సీపీఐతో జత!**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలోనూ బీఆర్ఎస్ తన పట్టు నిలుపుకుంది. ఇక్కడ ఛైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. ఇబ్రహీంపట్నంలో బీజేపీతో జతకట్టిన బీఆర్ఎస్, ఇక్కడ మాత్రం వామపక్షాలతో చేతులు కలిపింది. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ కౌన్సిలర్లు ఎన్నికకు దూరంగా ఉండటం గమనార్హం.

**- ఖానాపూర్‌లో రసాభాస..**
**అధికారులతో వాగ్వాదం**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కౌన్సిలర్ల మధ్య ఓటింగ్

2లో..

# ఏపీ కొత్త మ్యాప్ విడుదల

## - తేడాలు సుస్పష్టం, మధ్యలో అమరావతి



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. పరిపాలనా సౌలభ్యం కోసం మ్యాప్ లో సైతం భారీ మార్పులు సంభవించాయి. రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ ప్రభుత్వం కొత్త మ్యాప్ ను విడుదల చేసింది. ఇటీవల ప్రకటించిన కొత్త జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. రాష్ట్ర రాజధానిగా అమరావతి అని స్పష్టంగా పేర్కొంది. దీంతో పాటు కొత్త జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. ప్రకాశం జిల్లా మార్కాపురం, పశ్చిమ గోదావరి- ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలను తీసుకుని పోలవరం కేంద్రంగా మరో జిల్లా ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ రెండూ కూడా కొత్త మ్యాప్ లో ఉన్నాయి. ఆయా జిల్లాల సరిహద్దులను వేరు చేస్తూ మ్యాప్ రూపుదిద్దుకుంది.

2లో..

# అమరావతి పనుల్లో వేగం పెంచండి

## - రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష

**- రూ.57 వేల కోట్లతో పనులు, వేగం పెంచాలని సీఎం ఆదేశం**
**- గడువు విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ**
**- ఇది కాంట్రాక్టు కాదు, చరిత్రలో భాగస్వామ్యం అవుతారన్న సీఎం**
**- మానవ వనరులను పెంచుకోవాలని నిర్మాణ సంస్థలకు సూచన**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి పనుల్లో కాంట్రాక్ట్ సంస్థల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు శనివారం రోజున తన క్యాంపు కార్యాలయంలో రాజధాని అమరావతి నిర్మాణ పనులపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేస్తున్న సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రస్తుతం అమరావతి లో రూ.57,821 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, హౌసింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని

2లో..

# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి

## - రౌడీ రాజ్యమని బీఆర్ఎస్ ఆగ్రహం

- కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడి అని ఆరోపణ
- ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడే అన్న హరీష్
- పోలీసులది ప్రేక్షక పాత్ర తప్ప మరేం లేదంటూ విమర్శలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని ఆయన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై శనివారం జరిగిన దాడి రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తుముకుంట అంక్షా రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా క్యాంప్ ఆఫీసులోకి దూసుకెళ్లారు.

2లో..

# చెరువుల రక్షణపై హైడ్రా యాక్షన్ ప్లాన్

- చెరువుల పక్కన ప్రభుత్వ భూములుంటే స్వాధీనం
- అంగుళం ప్రభుత్వ భూమిని వదిలే ప్రసక్తే లేదు
- హైడ్రా కమిషనర్ కీలక ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను గురించి పూర్తి స్థాయిలో విచారించి వాటిని స్వాధీనం చేసుకోవాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

2లో..

# ఆ రెండు కూటములు మోసపూరితమైనవి

## - ప్రత్యర్థి పార్టీలపై నిప్పులు చెరిగిన విజయ్



చెన్నై (ప్రశ్న న్యూస్) నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ పుదుచ్చేరి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రజలతో మమేకమై, వారిలో ఒకరిగా నిలబడే అభ్యర్థులనే తమ పార్టీ బరిలోకి దించిందని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 9న 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ప్రచారానికి కేవలం నాలుగు రోజులే మిగిలి ఉండటంతో

2లో..

# కేరళంలో కాంగ్రెస్ ఓటమి ఖాయం

## - అందుకు రేవంత్ రెడ్డే కారణమన్న బండి సంజయ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. కాంగ్రెస్ పెద్దలకు మూటలు అప్పగించడానికే రేవంత్ రెడ్డి కేరళంకు వెళ్లారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చెబుతున్న అబద్ధాలే కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించబోతున్నాయని అన్నారు. హుజూరాబాద్ సిర్సపల్లి, రంగాపూర్ సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన హాట్ కామెంట్స్ చేసారు.
తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి కేరళం ఎన్నికల ప్రచారంలో చెప్పడం పచ్చి అబద్ధమని అన్నారు. 6 గ్యారంటీల అమలుపై తాను ముఖ్యమంత్రికి సవాల్ విసరుతున్నానని కేరళం మీడియాను తీసుకుని తెలంగాణలో పర్యటిద్దామన్నారు. తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమని అన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ, రూ.4 వేల ఆసరా పెన్షన్లు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా అమలు చేయలేదని తాను నిరూపిస్తానని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి

2లో..

# దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ సీట్లు కోల్పోతాయనడం అవాస్తవం

## - కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ



తిరువనంతపురం (ప్రశ్న న్యూస్) దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ సీట్ల తగ్గుతాయనే వాదనలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ప్రచారంలో వాస్తవం లేదని తేల్చారు. పథనంథిట్టలోని తిరువల్ల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ కేరళలో ఎల్డీఎఫ్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. ఇక్కడ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'నారీ శక్తి వందన్' చట్టానికి సవరణ కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించాలని ఈ విషయంలో ఏకాభిప్రాయం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. దక్షిణ భారత రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల తగ్గింపు ఉండదని ఆయన హామీ ఇచ్చారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశాల సమయాన్ని వ్యతిరేకిస్తూ, ఎన్నికల ప్రవర్తనా

2లో..

# గాయపడిన సింహం మరింత ప్రమాదకరం

ఆరోపణపై స్పందిస్తూ పార్టీ నుంచి తనకు అలాంటి విజ్ఞప్తి రాలేదని, పైగా పార్టీలోని 10 మంది ఎంపీల్లో 6-7 మంది కూడా సంతకం చేయలేదని, కేవలం తననే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారని ప్రశ్నించారు. మరోవైపు ఆప్ నాయకత్వం చద్దాపై తీవ్ర విమర్శలు చేస్తోంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్ అరెస్ట్ అయినప్పుడు చద్దా లండన్‌లో ఉండి పార్టీకి దూరంగా ఉన్నారని, క్లిష్ట సమయంలో పార్టీకి అండగా నిలవలేదని ఆరోపిస్తున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సైతం స్పందిస్తూ చద్దా కాంప్రమైజ్ అయ్యారని, సీరియస్ రాజకీయ అంశాలను వదిలి కేవలం సాఫ్ట్ పీఆర్ కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. పంజాబ్ వ్యవహారాల్లో ఆయన అతిగా జోక్యం చేసుకుంటున్నారనే అసంతృప్తి కూడా పార్టీలో ఉంది. ప్రస్తుతం రాఘవ్ చద్దా తన సోషల్ మీడియా బయో నుంచి ఆప్ పేరును తొలగించారు. కేవలం రాజ్యసభ ఎంపీ అని మార్చుకున్నారు. ఆయన త్వరలోనే బీజేపీలో చేరతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, చద్దా ఆ విషయాన్ని ధృవీకరించలేదు. గాయపడిన సింహం మరింత ప్రమాదకరం అనే డైలాగ్‌తో ఆయన ఇచ్చిన హెచ్చరిక, ఆప్ రాజకీయాల్లో పెను మార్పులకు సంకేతంగా కనిపిస్తోంది.

# బీఆర్ఎస్ వ్యూహాత్మక విజయం

సమయంలో (చేతులు ఎత్తే క్రమంలో) తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అధికారుల నిర్ణయాలపై స్థానిక ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరు పక్షపాతంగా ఉందని ఆరోపిస్తూ వారితో గొడవకు దిగడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మొత్తానికి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో బీఆర్ఎస్ తన వ్యూహాలతో మెజారిటీ పీఠాలను దక్కించుకుని పైచేయి సాధించింది.

# ఏపీ కొత్త మ్యాప్ విడుదల

అలాగే గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సరిహద్దు ప్రాంతాన్ని రాజధాని అమరావతి ప్రాంతంగా గుర్తించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి, వికేంద్రీకరించే లక్ష్యంతోనే ఈ పునర్విభజన చేపట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. విభజన అనంతరం 13 జిల్లాల ఏపీ ఏర్పాటైంది. వైఎస్ జగన్ హయాంలో ఇది 26 జిల్లాలుగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంలో వీటి సంఖ్య 28 కి పెరిగింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ పార్లమెంట్ చట్టాన్ని ఆమోదించిన అనంతరం పలు కీలక పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. లోక్ సభ ఆమోదించిన సమయంలో మావిగన్ ప్రతిపాదనను తెరమీదికి తీసుకొచ్చారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి. మచిలీపట్నం- విజయవాడ- గుంటూరు (మావిగన్) ప్రాంతాన్ని రాజధానిగా అభివృద్ధి చేయాలని సూచించారు.

# అమరావతి పనుల్లో వేగం పెంచండి

అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు.అయితే రాజధాని అమరావతిలో ఇటీవల అగ్నిప్రమాదాల్లో నిర్మాణ సంస్థల తీరును సీఎం చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్టు సంస్థలకు లేదా? అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్న తర్వాత కూడా కాంట్రాక్టు సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికితోడు ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అని సీఎం చంద్రబాబు అధికారులను ప్రశ్నించారు.జరగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు, ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రాజెక్టు మేనేజర్లుగా సమర్థులను నియమించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సరైన వాళ్లను నియమించుకోకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని హెచ్చరించారు. అమరావతి నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందేనని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇందులో ఏ మాత్రం రాజీ ఉండదని తేల్చిచెప్పారు. అంతేకాకుండా రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని అధికారులకు సూచించారు. అయితే కృష్ణా జిల్లాలో ఫారెస్ట్ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని అధికారులు సీఎం కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నా అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందని చెప్పారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ ఈ సమస్యలను పరిష్కరిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇక, ఇటీవల అమరావతి నిర్మాణ పనులు జరుగుతున్న చోట చోటుచేసుకుంటున్న అగ్ని ప్రమాదాలు కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. తాజాగా అమరావతిలో మెగా కంపెనీ నిర్మాణలు చేపట్టిన చోట జరిగిన అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరగలేదని పోలీసులు తేల్చారు. సెలవు ఇవ్వలేకపోవడంతో సూపర్ వైజర్‌పై కోపం మరో సెక్యూరిటీ గార్డుతో గొడవ నేపథ్యంలో ఉద్దేశపూర్వకంగా సెక్యూరిటీ గార్డు రాము కంపెనీకి నిప్పుపెట్టాడని తెలిపారు.

# ఆ రెండు కూటములు మోసపూరితమైనవి

రాజకీయ వాతావరణం వేడెక్కింది. శనివారం తట్టన్‌చావడి మార్కెట్ ప్రాంతంలో జరిగిన బహిరంగ సభలో విజయ్ ప్రసంగించారు. ఈ సభకు భారీ సంఖ్యలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. అంతకుముందు ఆయన నిర్వహించిన రోడ్‌షోకు పోలీసులు నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సేపు కొనసాగినట్లు సమాచారం. తన పార్టీ పుదుచ్చేరిలో పోటీ చేయడం ఇదే మొదటిసారని గుర్తుచేసిన విజయ్, రాజకీయ నేపథ్యం చూసి కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలతో సంబంధాలున్న వారికే టికెట్లు కేటాయించామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యర్థి కూటములపై విజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎంకే-కాంగ్రెస్ కూటమిని ఉద్దేశిస్తూ, కాంగ్రెస్ అనేకసార్లు, డీఎంకే మూడుసార్లు పుదుచ్చేరిని పాలించినప్పటికీ, ప్రస్తుత వారి కూటమి కేవలం పేరుకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఆ కూటమిలోని నేతలు ప్రజలనే కాకుండా సొంత నాయకత్వాన్నే మోసం చేశారని, ఇది హాస్యాస్పదంగా మారిందని ఆరోపించారు. అదే సమయంలో ఎన్ఆర్ కాంగ్రెస్-బీజేపీ కూటమిపైనా ఆయన విమర్శలు చేశారు. దీనిని బలహీనమైన, అవకాశవాద కూటమిగా అభివర్ణించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం వారు తన పార్టీ పేరును వాడుకుంటున్నారని ఆరోపణలు చేశారు. కేంద్రంలో వేర్వేరు సమయాల్లో అధికారంలో ఉన్నప్పటికీ, పుదుచ్చేరికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదా కల్పించడంలో కాంగ్రెస్, బీజేపీ ఎందుకు విఫలమయ్యాయని ఆయన సూటిగా ప్రశ్నించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే, పుదుచ్చేరికి రాష్ట్ర హోదా సాధించడానికి 100 శాతం కృషి చేస్తామని ఆయన బలంగా హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ఏర్పడితే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని, ప్రభుత్వంలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని విజయ్ వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికలు "మోసపూరిత కూటములకు", "ప్రజా ఆధారిత పాలనకు" మధ్య జరుగుతున్న పోరాటమని అభివర్ణించారు. ఈ రెండు ప్రధాన కూటములను తిరస్కరించి, తమ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. "పుదుచ్చేరికి సుపరిపాలన అవసరం. మాకు అవకాశం ఇవ్వండి, మీకు అండగా నిలుస్తాం" అని విజయ్ పిలుపునిచ్చారు.

# కేరళంలో కాంగ్రెస్ ఓటమి ఖాయం

పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా? అని ప్రశ్నించారు. కేరళ ప్రజలతోపాటు మీడియాకు ఒక్కసారి తెలంగాణకు వచ్చి6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని ఆయన రిక్వెస్ట్ చేశారు. ఇదిలా ఉండగా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నామని సంజయ్ ప్రకటించారు. జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ప్రజలతోపాటు వన్యప్రాణులకు హాని కలిగించే నిర్ణయమిదని ఫైరయ్యారు. గత పాలకులు ప్రతిపాదిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డు ఏర్పాటు చేస్తోందన్నారు. హుజూరాబాద్ ప్రజల ఆందోళనకు బీజేపీ పక్షాన సంపూర్ణ మద్దతిస్తున్నామన్నారు. తక్షణమే హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో హుజూరాబాద్ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే డంపింగ్ యార్డ్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించాలన్నారు. ఇక అంతకుముందు బీజేపీ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఇల్లందు కుంట ప్రజలు గజమాలతో ఆయన్ను సత్కరించారు. అనంతరం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి విచ్చేసిన బండి సంజయ్ రథోత్సవంలో పాల్గొన్నారు.

# కేసీఆర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి

కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో లేకపోవడంపై నిరసన తెలుపుతూ, వారితో తెచ్చుకున్న సీఎం ఫోటోను అక్కడ గోడకు తగిలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో కార్యాలయ ఫర్నీచర్, కిటికీ అద్దాలు ధ్వంసం కావడంతో గజ్వేల్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

ఈ ఘటనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మా దగ్గర కూడా కండలు తిరిగిన వాళ్లు ఉన్నారు అని చేసిన వ్యాఖ్యలే ఈ అరాచకాలకు ప్రేరణ అని ఆమె మండిపడ్డారు. సీఎం స్థాయి వ్యక్తి రౌడీ భాషలో మాట్లాడటం వల్లే కాంగ్రెస్ కార్యకర్తలు ఇలా రెచ్చిపోతున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి బదులు గూండా రాజ్యం నడుస్తోందని ఆమె ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం ప్రశాంతంగా అభివృద్ధి పథంలో ఉండేదని, ఇప్పుడు అల్లకల్లోలం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న హైడ్రా కూల్చివేతలు, భూముల సేకరణ వంటి అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను లాక్కోవడమే పనిగా పెట్టుకుందని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. గజ్వేల్ దాడి కేవలం ఒక కార్యాలయంపై జరిగిన దాడి కాదని, ఇది ప్రతిపక్ష గొంతును నొక్కే ప్రయత్నమని ఆమె విమర్శించారు. తిరుమల తరహాలో ఆధ్యాత్మిక కేంద్రాల్లో రాజకీయాలు వద్దు అని ఒకవైపు చెబుతూనే, మరోవైపు ఇలాంటి దాడులను ప్రోత్సహించడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనను మాజీ మంత్రి హరీశ్ రావు కూడా తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, బీహార్ గ్యాంగ్‌లను తలపించేలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు అనేది ప్రభుత్వ ఆస్తి అని, దాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గజ్వేల్ లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యాలయానికి చేరుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది.

## చెరువుల రక్షణపై

# హైడ్రా యాక్షన్ ప్లాన్

సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయా భూములను చెరువుల అభివృద్ధిలో భాగం చేయాలన్నారు. ఆక్రమణదారుల పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువులను శనివారం ఆయన పరిశీలించారు. చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్షించారు. రెండు నెలల్లో చెరువుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఐటీ కేంద్రానికి చేరువగా ఉన్న తమ్మిడికుంటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా ఇక్కడకు వస్తే ఒత్తిడి కూడా దూరమయ్యేలా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ సూచించిన విషయాన్ని చెరువు అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న అధికారులకు కమిషనర్ వెల్లడించారు. చెరువు చుట్టూ పచ్చదనం నిండుగా కనిపించాలని సూచించారు. బయట కంటే చెరువు చెంత 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా గ్రీనరీని పెంపొందించాలన్నారు. చెరువు చుట్టూ పాత్ వేలు, కూర్చొని సేద దీరేందుకు వీలుగా సీటింగ్ వ్యవస్థ, పార్కులు, పచ్చిక బైళ్లు ఉండేలా చూడాలన్నారు.

చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు. సున్నం చెరువు చెంత సర్వే నంబరు 30, 31కి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుని ప్రభుత్వ భూమి ఉంటే అంగుళం కూడా పోకుండా సెక్యూర్ చేయాలన్నారు. ఈ రెండు సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తమ్మిడికుంట చెరువుకు పైభాగంలో కింది భాగంలో ఉన్న ప్రభుత్వ భూములను తమదిగా క్లెయిమ్ చేస్తున్న వారి పత్రాలను పరిశీలించాలన్నారు. తమ్మిడికుంట చెరువును ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతుంటే పై భాగంలో వేస్తున్న చెత్త, వ్యర్థాల వల్ల మళ్లీ నీరు కలుషితమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు.సున్నం చెరువు చెంతన ఉన్న బోరబండ బస్తీ, ఎన్ఆర్ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా చెరువులోకి కలిసేలా ఇన్‌లెట్లను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వరద నీరు చెరువులోకి చేరేలా మురుగు నీరు కిందకు పోయేలా డైవర్ట్ కాలువ నిర్మాణం కూడా పూర్తయిందని త్వరలో అనుసంధానం చేయాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరించారు. అయితే ఈ అనుసంధానం జరగకపోవడంతో సున్నం చెరువు రోడ్డు నుంచి బస్తీలోకి వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారిందని ఇక్కడ పైపులైన్లు వేసి మురుగు సాఫీగా సాగేలా చూడాలని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల్లో మున్సిపల్ అధికారులతో కలిసి వచ్చి సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. సున్నం చెరువును ఆనుకుని వెళ్తున్న హైటెన్షన్ వైర్ల కింద ఆక్రమణలను తొలగించి రహదారి విస్తరణ చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు.

## దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ సీట్లు

# కోల్పోతాయనడం అవాస్తవం

నియమావళి (ఎంసీసీ) ఉల్లంఘన జరిగిందని ఆరోపించింది. గతంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలోనే లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఆమోదం పొందిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో జరగబోయే పార్లమెంట్ సమావేశాలలో నారీ శక్తి వందన్ చట్ట సవరణను ఆమోదించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులను సమావేశానికి ఆహ్వానించామని, వారు తమ మాట వింటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్నికలు జరగనున్న రాష్ట్రంలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ జనాభా నియంత్రణలో మెరుగైన పనితీరు కనబరిచిన దక్షిణ భారత రాష్ట్రాల లోక్‌సభ సీట్ల తగ్గింపు గురించిన ఆందోళనలను ప్రధాని మోదీ దూరం చేసే ప్రయత్నం చేశారు. "ఏ సీట్లు తగ్గవు, పైగా పెరుగుతాయి. ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. 2029 నుండి పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించడమే తమ లక్ష్యమని వివరించారు."లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించింది మా ప్రభుత్వమే. పార్లమెంట్ మూడు రోజుల్లో తిరిగి సమావేశం కానుంది. మేము ఆమోదించిన చట్టం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తుంది, ఇది 2029 లోక్‌సభ ఎన్నికల నుండి ప్రయోజనాలను అందించాలి. పార్లమెంట్‌లో మహిళల 33 శాతం భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి ఒక చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన సవరణను ఏకాభిప్రాయంతో ఆమోదించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. "పార్లమెంట్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఎలా ఏకాభిప్రాయంతో ఆమోదించిందో, అదే విధంగా ఏప్రిల్ 16-18 నుండి రెండు పనులు చేయాలి. కేరళ, తమిళనాడు లేదా జనాభా నియంత్రణలో మంచి పని చేసిన ఇతర రాష్ట్రాలు - ఈసారి లోక్‌సభ సీట్లు ఎక్కడా తగ్గకుండా మేము చట్టంలో కచ్చితంగా చేయాలి" అని ఆయన అన్నారు.రెండోది మహిళల కోసం అదనపు సీట్లు పెరగాలి. తద్వారా మన దక్షిణ రాష్ట్రాలకు ఈ గొప్ప ప్రయోజనం లభిస్తుంది. మేము చట్ట సవరణ కోసం సమావేశాన్ని పిలుస్తున్నాము. కాంగ్రెస్ నాయకులను సమావేశానికి పిలిచాం, వారు మమ్మల్ని వింటారని ఆశిస్తున్నాం ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదించడం అవసరం" అని ఆయన ఇంకా తెలియజేశారు. మరోవైపు, పార్లమెంటు సమావేశాలను ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో నిర్వహించడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని కాంగ్రెస్ శుక్రవారం ఆరోపించింది.

ఈ నెల చివరలో జరగాల్సిన పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడమే దీని ఉద్దేశ్యం అని కాంగ్రెస్ అనుమానం వ్యక్తం చేసింది. పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ విషయమై రాజ్యాంగాన్ని సవరించడంలో ఎటువంటి హడావిడి వద్దు అని కాంగ్రెస్ హెచ్చరించింది. ఇది అత్యంత సున్నితమైన అంశమని, అనేక రాష్ట్రాలకు తీవ్ర నష్టాన్ని కలిగించవచ్చని ఆ పార్టీ పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయం "ఏకపక్షమైనది, ఏకపక్షంగా తీసుకున్నది" అని కాంగ్రెస్ విమర్శించింది.

కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పార్టీ అధిపతి మల్లికార్జున్ ఖర్గే మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మధ్య జరిగిన లేఖల ద్వారా, మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లు కోసం ఏప్రిల్ 29న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని పార్టీ డిమాండ్ చేసిందని తెలిపారు. విపక్షం నుండి ఇంత స్పష్టత ఉన్నప్పటికీ, తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికల ప్రచారం ఉధృతంగా ఉన్న సమయంలో, ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించే ప్రభుత్వ నిర్ణయం "ఏకపక్షంగా, ఏకపక్షంగా ముందుకు సాగింది" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదించబడిందని, అప్పుడే ఖర్గే 2029 సాధారణ ఎన్నికల నుండి దీన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం "దాదాపు 30 నెలల తర్వాత ఇప్పుడు మేల్కొంది" అని, 2029 సాధారణ ఎన్నికల నుండి మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలని ప్రతిపాదిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లు ఉన్నాయి. 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదనతో, సీట్ల సంఖ్య 816 కు చేరుకుంటుంది. ఇందులో 273 సీట్లు (సుమారు మూడింట ఒక వంతు) మహిళల కోసం రిజర్వ్ చేయబడతాయి. లోక్ సభ, రాజ్యసభలు ఏప్రిల్ 2న ఏప్రిల్ 16 వరకు వాయిదా పడ్డాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమై, మధ్యంతర విరామం తీసుకున్నాయి.

## బి.ఆర్. నాయుడుని వెంటనే

# చైర్మన్ పదవి నుండి తొలగించాలి




హిందూపురం (ప్రశ్న న్యూస్) వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుమల పవిత్రతను కాపాడే దిశగా, బి.ఆర్. నాయుడుని వెంటనే బి ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు:రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డ చౌళూరు మధుమతి రెడ్డి హిందూపురం పట్టణంలోని వెంకటరమణ స్వామి" వారి ఆలయంలో హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్ దీపిక వేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డ చౌళూరు మధుమతి రెడ్డి ఈ సందర్భంగా మధుమతి రెడ్డి మాట్లాడుతూ టిటిడి పవిత్రతను దెబ్బతీస్తున్న బీఆర్ నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని. ఆయన అనైతిక కార్యకలాపాలు, వ్యవహార శైలి కారణంగా టిటిడి ప్రతిష్ట దెబ్బతింటోందని బిఆర్ నాయుడు రాసలీలలు వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికీ బీఆర్ నాయుడును వెనకేసుకు వస్తున్న చంద్రబాబు. ప్రపంచవ్యాప్తంగా హిందూ భక్తులు, సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలు పట్టించుకోకుండా ఈ కూటమి ప్రభుత్వం బి ఆర్ నాయుడు ని కొనసాగిస్తున్నారు అని అన్నారు. కావున వెంటనే టిటిడి చైర్మన్ పదవి నుంచి బి. ఆర్. నాయుడును వెంటనే తొలగించి, సంస్థ పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సమన్వయకర్త దీపికమ్మ గారు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు వేణు రెడ్డి ,హిందూపురం రూరల్ ఎంపీపీ రత్నమ్మ , వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, వైయస్ఆర్సీపీ నాయకులు ,కార్యకర్తలు,పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్సేనయ్యాదర్గాలో ఎంఎల్ఏ పూజలు

**కడప** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హుస్సేనయ్య దర్గా వద్దకు విచ్చేసి ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే గారు యెద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే ని శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన

# మెదక్ జిల్లా కలెక్టర్

**మెదక్** జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను శనివారం రోజునపరిశీలించారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాం వద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు

## మామిడి వలస రెవెన్యూ గ్రామంలో

# 26 పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

- ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో పుస్తకాల పంపిణీ
- మామిడి వలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతం
- రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు వెల్లడి




**అల్లూరి జిల్లా పాడేరు:డుంబ్రిగుడ,** అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండల పరిధిలోని కొర్ర పంచాయతీలో శనివారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మామిడి వలస గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో, ప్రభుత్వం జారీ చేసిన రాజముద్ర తో ఉన్న కొత్త పాసు పుస్తకాలను రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు, తహసీల్దార్ త్రివేణి, మండల ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు.రీ-సర్వే అనంతరం ఖచ్చితమైన కొలతలతో, ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన 26 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డూమ్బ్రిగూడ మండలం తహసీల్దార్ త్రివేణి, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ రైతుల భూములకు భద్రత కల్పించడమే లక్ష్యంగా రీ-సర్వే నిర్వహించి, రాజముద్రతో కూడిన అధికారిక పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాల వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడంలోనూ, భూ వివాదాల పరిష్కారంలోనూ ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పాసు పుస్తకం లో ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. భూ విస్తీర్ణం ఖచ్చితమైన మ్యాప్ కూడా పొందుపరచడం జరిగింది. తమ చేతుల్లోకి అధికారిక పాసు పుస్తకాలు రావడంతో మామిడివలస గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. తదుపరి పాసు పుస్తకాలు పంపిణీ విషయమై రాష్ట్ర ప్రభుత్వము నుండి ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు పట్టదారులు ఏ విధంగా స్పందించాలో అవగాహన కల్పించారు.

## పెద్దపల్లి జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు**

**పెద్దపల్లి** గోదావరిఖనిలోని రాజేష్ థియేటర్ వద్ద అతి వేగంగా వచ్చి కరెంట్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అవ్వడంతో, కారులో నలుగురు వ్యక్తులు ఇరుక్కున్నారు. ఈ ప్రమాదంలో శ్రీధర్ అనే సింగరేణి ఉద్యోగి మృతిచెందగా, తీవ్ర గాయాలపాలైన మరో ముగ్గురిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

# విజయ్ పార్టీకి తలనొప్పులు



**చెన్నై,** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం పార్టీలో టికెట్ల కేటాయింపు చిచ్చు రేపింది. తిరుత్తణి నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించబడిన అడ్వకేట్ సత్యకుమార్ తీరుపై స్థానిక నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆయనతో ప్రచారానికి వెళ్లడంలేదు. తిరుత్తణి నియోజకవర్గ టీవీకే అభ్యర్థి సత్యకుమార్‌ను మార్చాలని డిమాండ్ చేస్తూ జిల్లా కార్యదర్శితో సహా నగర, మండల స్థాయి నాయకులందరూ ప్రచారాన్ని బహిష్కరించారు. విజయ్ పార్టీ తరపున బరిలోకి దిగిన సత్యకుమార్, నామినేషన్ వేసే సమయంలో పార్టీ నేతలకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా ఒంటరిగా వెళ్లి పత్రాలు సమర్పించడం స్థానిక కేడర్‌కు ఆగ్రహం తెప్పించింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన అభ్యర్థి తమకు వద్దంటూ వందలాది మంది కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు.సత్యకుమార్ గతంలో తిరుత్తణి యువతను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆయనకు శాపంగా మారాయి. ఇక్కడి యువత అంతా గంజాయి బ్యా అని, వారికి కనీసం చదవడం, రాయడం కూడా రాదని ఆయన కించ పరిచేలా మాట్లాడారని స్థానిక నేతలు ఆరోపిస్తున్నారు. తమ ప్రాంతాన్ని, యువతను అవమానించిన వ్యక్తికి తాము ఓట్లు ఎలా అడుగుతామని వారు ప్రశ్నిస్తున్నారు. అభ్యర్థిని తక్షణమే మార్చకపోతే తాము ఎన్నికల పనులకు దూరంగా ఉంటామని పార్టీ అధిష్టానానికి అల్టిమేటం జారీ చేశారు.శ్రేణుల మద్దతు కరువవ్వడంతో సత్యకుమార్ గత్యంతరం లేక తిరుత్తణి రోడ్లపై ఒంటరిగా ప్రచారం మొదలుపెట్టారు. చేతిలో పార్టీ జెండా పట్టుకుని, దారిలో వెళ్లే వాహనదారులను, వ్యాపారులను ఆపి తనకు ఓటు వేయాలని అర్థించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఒకప్పుడు విజయ్ పార్టీ అభ్యర్థి అంటే భారీ ఊరేగింపులు ఉంటాయని ఆశించిన జనానికి, అభ్యర్థి ఇలా ఒంటరిగా రోడ్డుపై నిలబడి ఉండటం కనిపిస్తోంది. పార్టీ స్థాపించిన తొలి ఎన్నికల్లోనే ఇలాంటి అంతర్గత విభేదాలు బయటపడటం టీవీకే వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు ఇతర నియోజకవర్గాల్లో విజయ్ క్రేజ్‌తో పార్టీ దూసుకుపోతుంటే, తిరుత్తణిలో మాత్రం పరిస్థితి రివర్స్ అయ్యింది. మరి ఈ నిరసనలతో విజయ్ తన అభ్యర్థిని మారుస్తారా? లేక సత్యకుమార్‌తోనే ముందుకు వెళ్తారా? అన్నది ఇప్పుడు తమిళ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

## టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహారశైలిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం

**నంద్యాల** టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు వ్యవహారశైలిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుమల శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే విధంగా అశ్లీల, అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న బి.ఆర్. నాయుడును వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, నంద్యాల పట్టణంలోని గుడిపాడి గడ్డ ప్రాంతంలో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో వైసీపీ నేతలు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ, "శ్రీవారి పవిత్రతను కాపాడాల్సిన అత్యున్నత బాధ్యతలో ఉండి, అశ్లీల కార్యక్రమాలకు పాల్పడటం అత్యంత సిగ్గుచేటు. ఇది కేవలం ఒక వ్యక్తి తప్పిదం మాత్రమే కాదు ? టీటీడీ ప్రతిష్ఠకు మచ్చ" అని తీవ్రంగా విమర్శించారు. బి.ఆర్. నాయుడు వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం సెక్రెటరీ శశికళ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి నంద్యాల వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దల్ మిల్ అమీర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా,వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, నంద్యాల జిల్లా వైసిపి అధికార ప్రతినిధి అనిల్ అమృత రాజ్, నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, వైసీపీ జిల్లా కార్యదర్శులు దేవ నగర్ బాషా, శివనాగిరెడ్డి, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు, మాజీ కౌన్సిలర్స్ దండే బోజ్జయ్య, పడకండ్ల సుబ్రమణ్యం,పున్న శేషయ్య, లక్ష్మీనారాయణ,శాదిక్ బాషా, చింపింగ్, ఆరిఫ్ నాయక్, బాసిద్, చంద్రశేఖర్ రెడ్డి, మేష చంద్రశేఖర్, కలాం భాష, మునయ్య, నంద్యాల అసెంబ్లీ దూదేకుల సంఘం అధ్యక్షురాలు హుస్సేనమ్మ, వైసిపి నాయకులు దండే సుధాకర్, కిరణ్ కుమార్, గన్ని కరీం, అశోక్ రెడ్డి, నిరవాటి రవి నాగరాజు, శంకర్ నాయక్, మధు గౌడ్ మరియు వైసీపీ నాయకులు ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేరళను ముంచెత్తుతున్న కమలం నేతలు

**తిరువనంతపురం,** కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతోంది. దక్షిణాదిన కర్ణాటక తర్వాత కేరళను తన తదుపరి లక్ష్యంగా మార్చుకున్న కమలదళం, ఈసారి మిషన్ కేరళ' పేరుతో అత్యంత పకడ్బందీగా ముందుకు సాగుతోంది. ముఖ్యంగా యువ నాయకత్వానికి పెద్దపీట వేస్తూనే, జాతీయ స్థాయి దిగ్గజాలను క్షేత్రస్థాయి ప్రచారంలోకి దించుతూ ప్రత్యర్థి పార్టీలైన ఎల్‌డిఎఫ్ , యుడిఎఫ్ లకు సవాల్ విసురుతోంది.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కేరళలో సుడిగాలి పర్యటనలు చేస్తూ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. తాజాగా ఎర్నాకులం జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొని, కేరళ అభివృద్ధికి మోదీ నాయకత్వమే శరణ్యమని ఉద్ఘాటించారు. ఎర్నాకులంను ఇండస్ట్రియల్ పవర్ హౌస్ గా మారుస్తామని హామీ ఇస్తూ, స్థానిక ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. కేరళలో కేవలం ఓట్లు పెంచుకోవడమే కాకుండా, ఈసారి గణనీయమైన సంఖ్యలో సీట్లు గెలుచుకోవడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి గత మూడు, నాలుగు వారాలుగా కేరళలోనే మకాం వేసి, ఎర్నాకులం జిల్లా ఇంచార్జ్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ నేతల పర్యటనలను సమన్వయం చేయడంతో పాటు, స్థానిక కేడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేయడంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఎర్నాకులం జిల్లాలోని త్రిపునిత్తుర ఎన్డీయే అభ్యర్థి అంజలి నాయర్, ఇతర అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహ ప్రతివ్యూహాలను రచిస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును పెంచేందుకు కృషి చేస్తున్నారు.కేరళలో ఈసారి బిజెపి అగ్రనేతలంతా రంగంలోకి దిగుతున్నారు. జె.పి. నడ్డా, స్మృతి ఇరానీ వంటి నేతలు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ షోలు, బహిరంగ సభలతో హోరెత్తిస్తున్నారు. గతంలో త్రిపుర, అస్సాంలలో బిజెపి ఎలాగైతే అసాధ్యమైన విజయాలను సాధించిందో, కేరళలో కూడా అదే చరిత్ర పునరావృతమవుతుందని బిజెపి వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. క్రైస్తవ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి హామీలతో బిజెపి ఈసారి గట్టి పోటీనిస్తోంది.

## అమరావతికి కొత్త పిన్ కోడ్...

**విజయవాడ,** ఆంధ్రుల రాజధాని అమరావతికి పార్లమెంటు ఆమోదం రావడంతో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. అమరావతికి చట్టబద్ధతతో పాటు కొత్త పిన్ కోడ్ సైతం వచ్చేస్తుంది. రెండు రోజుల్లో ప్రెసిడెంట్ సంతకంతో అమరావతి తీర్మానం చట్టబద్ధంగా గెజిట్‌లోకి వెళ్ళిపోనుంది. దానితో అమరావతికి తనదైన పిన్ కోడ్ కూడా రాబోతుంది. దానివల్ల వల్ల రాజధానిలో పోస్టల్ శాఖ పరంగా కొత్త ఆస్థిత్వం వచ్చినట్టు అవుతుందని స్థానికులు చెబుతున్నారు.ప్రస్తుతానికి రాజధాని అమరావతికి తనదంటూ ఒక పిన్ కోడ్ లేదు. అలా ఉండాలి అంటే జనరల్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉండాలి. ఇప్పటికైతే వెలగపూడి పిన్ కోడ్ 522237నే వాడుతున్నారు. సెక్రటేరియెట్ అవసరాల కోసం 5222238ని కూడా వాడుతున్నారు. అమరావతికి కేంద్రం ఆమోదం తెలపడంతో ఇప్పుడు తనకంటూ ఒక ప్రత్యేకమైన పిన్‌కోడ్‌ను రెడీ చేస్తున్నారు. ఇప్పటికే జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణం కోసం అమరావతిలో స్థలాన్ని కేటాయించింది ప్రభుత్వం. దానితో ఆ విధమైన అడ్డంకులు కూడా అమరావతికి లేనట్టే. పిన్ కోడ్‌తో పాటు అమరావతికి శాశ్వత ఖాతా, ఖాతా కోడ్ లు కూడా కేటాయించనున్నారు.విజయవాడకు చెందిన ఒక సామాజికవేత్త కమ్ అడ్వకేట్ అడిగిన సమాచారం మేరకు పోస్టల్ శాఖ క్లారిటీ ఇచ్చింది. అమరావతిలో ఆల్రెడీ తమకు కేటాయించిన స్థలంలో జనరల్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణం అయ్యాక ఉన్నత స్థాయిలో అనుమతి తీసుకుని అమరావతికి ప్రత్యేక పిన్ కోడ్ మంజూరు చేస్తామని పోస్టల్ అధికారులు తెలిపారు.

**పిన్ కోడ్ వ్యవస్థ ప్రారంభం అయింది ఇలా!** పిన్ కోడ్ అంటే పోస్టల్ ఇండెక్స్ నెంబర్. దీని ద్వారా ఉత్తరాలు చేరవేయడానికి ఇతర పోస్టల్ కార్యకలాపాలను పక్కాగా నిర్వహించడానికి వీలవుతుంది. ప్రతీ పోస్ట్ ఆఫీస్‌కి ఒక ప్రత్యేకమైన పిన్‌కోడ్ ఉంటుంది. ఈ ఆరు అంకెల నెంబర్‌తో పోస్ట్ ఎక్కడికి వెళ్లాలో పక్కాగా తెలిసిపోతుంది. ఈ వ్యవస్థను 15 ఆగస్టు 1972లో ప్రారంభించారు. ఈ ఆరు అంకెల నెంబర్‌లో మొదటి అంకె పోస్ట్ ఆఫీస్ ఉన్న జోన్, రెండో అంకె పోస్ట్ ఆఫీస్ సబ్ జోన్ తెలియజేస్తాయి. ఆ రెండు అంకెలకు మూడో నెంబర్ తోడైనప్పుడు పోస్ట్ ఆఫీస్ ఉన్న జిల్లా, పోస్టల్ ఏరియా తెలుసుకోవచ్చు. తరువాతి మూడు అంకెలు పోస్టల్ సర్కిల్‌ను పోస్ట్ ఆఫీస్ అడ్రస్ తెలియజేస్తాయి. తెలంగాణకు ముందు రెండు నెంబర్ లు 50గానూ, ఏపీకి 51,52,53 కేటాయించారు.

## మమతకు ముస్లిం కూటమి కష్టాలు

**బెంగాల్,** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్దాలుగా తృణమూల్ కాంగ్రెస్ వెన్నంటి ఉన్న ముస్లిం ఓటు బ్యాంకు లో ఈసారి అనూహ్యమైన మార్పులు కనిపిస్తున్నాయి. ముఖ్యం అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం , మాజీ టీఎంసీ ఎమ్మెల్యే హుమాయున్ కబీర్ స్థాపించిన ఆమ్ జనతా ఉన్నయన్ పార్టీ జతకట్టడం బెంగాల్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసింది. ఈ కూటమి మమతా బెనర్జీ విజయ అవకాశాలను దెబ్బతీస్తుందా? లేక బీజేపీకి పరోక్షంగా లాభం చేకూరుస్తుందా? బెంగాల్ జనాభాలో సుమారు 30 శాతం ఉన్న ముస్లిం ఓటర్లు 2011 నుండి మమతా బెనర్జీకి రక్షణ కవచంగా నిలుస్తూ వస్తున్నారు. అయితే, ఈసారి ఎంఐఎం-ఏజేయూపీ కూటమి 182 స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించడం టీఎంసీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ముఖ్యంగా ముర్షిదాబాద్, మాల్డా, ఉత్తర దినాజ్‌పూర్ వంటి జిల్లాల్లో ఈ కూటమి ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. హుమాయున్ కబీర్ లాంటి క్షేత్రస్థాయి పట్టున్న నేత తోడవ్వడం ఒవైసీకి కలిసివచ్చే అంశం.ఒవైసీ తన ప్రసంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగా చూశారు తప్ప, వారికి రాజ్యాధికారంలో వాటా ఇవ్వలేదు అని ఆయన ఆరోపిస్తున్నారు. లక్షలాది మంది ముస్లింల ఓబీసీ సర్టిఫికెట్లను రద్దు చేయడాన్ని ప్రధాన అస్త్రంగా మార్చుకుని, మైనారిటీలలో అసంతృప్తిని రగిలిస్తున్నారు. కేరళ, తమిళనాడు ఎన్నికలకు దూరంగా ఉండి కేవలం బెంగాల్‌పైనే దృష్టి సారించడం ఒవైసీ సీరియస్‌నెస్‌ను తెలియజేస్తోంది.టీఎంసీ శ్రేణులు ఈ కూటమిని బీజేపీకి బి టీమ్ అని అభివర్ణిస్తున్నాయి. ముస్లిం ఓట్లు చీలితే అది సహజంగానే బీజేపీకి లాభిస్తుందని, అందుకే కేంద్రంలోని పెద్దల కనుసన్నల్లోనే ఈ పొత్తు కుదిరిందని మమత ఆరోపిస్తున్నారు. అయితే, మమత అసమర్థ పాలన వల్లే బీజేపీ బెంగాల్‌లో 77 స్థానాలకు చేరుకుంది, దానికి మేము కారణం కాదు అని ఒవైసీ ధీటుగా సమాధానమిస్తున్నారు. ముస్లింలకు స్వతంత్ర రాజకీయ నాయకత్వం కావాలన్నదే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేస్తున్నారు. ఈ కూటమి కేవలం ముస్లింలకే పరిమితం కాకుండా, దళితులు, ఆదివాసీలను కూడా కలుపుకుని వెళ్లాలని చూస్తోంది. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతపై పూనమ్ బేగంను బరిలోకి దించడం ద్వారా సామాన్య ముస్లిం ఓటర్లను ఆకర్షించాలని చూస్తున్నారు. దాదాపు 80 నుండి 90 నియోజకవర్గాల్లో ముస్లింలు గెలుపోటములను శాసించే స్థితిలో ఉండటంతో, అక్కడ పడే ప్రతి ఓటు మమతకు నష్టం, బీజేపీకి లాభం అన్నట్లుగా మారింది.బెంగాల్ ప్రజలు ఈసారి సెక్యులరిజం పేరుతో మమతకు మద్దతు ఇస్తారా? లేక తమ సొంత గొంతుక కోసం ఒవైసీ-కబీర్ కూటమి వైపు మొగ్గు చూపుతారా? అన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ ముస్లిం ఓట్లలో స్వల్పంగా 5 నుండి 10 శాతం చీలిక వచ్చినా, అది బెంగాల్ పీఠంపై మమత కూర్చోవడానికి అడ్డంకిగా మారవచ్చు. మే 4న వెలువడే ఫలితాలు ఈ ముస్లిం రాజకీయాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

## భవనం పైనుంచి దూకిన విద్యార్థిని

**కోదాడ** సూర్యాపేట జిల్లా కోదాడలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల భవనంపై నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్యా యత్నం చేసింది. బీటెక్ నాలుగో సంవత్సరం విద్యార్థిని బి. మైను (21) భవనంపై నుండి దూకింది. బాధిత విద్యార్థిని ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన యువతి. ఫోన్ మాట్లాడుకుంటూ భవనం పైనుండి దూకేసింది. తీవ్ర గాయాలైన మైనును కళాశాల యాజమాన్యం హుటాహుటిన ప్రైవేట్ ఆస్పత్రికి తరలించింది. ఆస్పత్రిలో విద్యార్థిని పరిస్థితి విషమంగా వుందని సమాచారం.

## మోండా మార్కెట్‌లో కూల్చివేతలు.. ఉద్రిక్తత

**సికింద్రాబాద్** మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూల్చివేతల్లో ఉద్రిక్తత నెలకొంది. షాపులు కూల్చివేయడానికి నిరసిస్తూ వ్యాపారులఎదురు తిరిగారు. పోలీసులను జెసిబి లను అడ్డుకొని దాడికి యత్నం చేసారు.జీహెచ్ఎంసి సిబ్బంది భయం తో పరుగులు తీసారు. వ్యాపారులు పోలీస్ స్టేషన్ ని ముట్టడించి ఆందోళనకు దిగారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని పేద ప్రజలందరూ వినియోగించుకోవాలి

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

**- వైద్య చికిత్స కోసం 8 లక్షల 50 వేల రూపాయల విలువైన ఊఅ ల అందజేత**

నిమ్స్ హాస్పటల్ లో చికిత్స కోసం నియోజకవర్గం లోని బాలంరాయి లోని అన్ననగర్ ప్రాంతానికి చెందిన వరడోలు యాదగిరికి 4 లక్షలు, రసూల్ పుర గన్ బజార్ కు చెందిన శివం భరత్ కి 2 లక్షలు, ఓల్డ్ బోయిన్ పల్లి సమతా నగర్ కు చెందిన మొహమ్మద్ సలీంకు 2 లక్షల 50 వేల రూపాయలు మొత్తం 8 లక్షల 50 వేల రూపాయల విలువైన ఊఅ లు ప్రభుత్వం నుంచి మంజూరు అయ్యాయి .శనివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పికెట్ లోని తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి, పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వరం లాంటిదని, కార్పొరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడా వైద్య సేవలు అందుతున్నాయని కావున పేద ప్రజలందరూ ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఊఅ లు అందించిన అనంతరం బాధితులు త్వరగా కోలుకుని తిరిగి ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని మనసారా ఆకాంక్షించారు.

## బాలల చట్టాలపై అవగాహన..

- బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు...
- అనాధ బాలలకు"మిషన్ వాత్సల్య పథకం"
- జి . విద్యాసాగర్ బాలల పరిరక్షణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సూర్యాపేట జిల్లా అధికారి.
- చదువుతోపాటు సంస్కారం ముఖ్యము...పనిని 100% పూర్తి చేయాలి. ....
- మానవ అభ్యుదయ అధ్యయన సంస్థ, ఆచార్య రమేష్ గురూజీ.






శనివారం నాడు కోదాడ పట్టణంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన" బాలల చట్టాలపై అవగాహన" కార్యక్రమంలో బాలల పరిరక్షణ, మహిళా -శిశు సంక్షేమ శాఖ సూర్యాపేట జిల్లా అధికారి జి. విద్యాసాగర్, పాల్గొని మాట్లాడినారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు, బాల్యవివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు నేరం, మిషన్ వాత్సల్య పథకం ద్వారా మత్తు పదార్థాలకు బానిసలైన బాలలకు పునరావాసం ఏర్పాటు చేయడం ,అనాధ బాలలకు స్పాన్సర్ షిప్ కార్యక్రమాలు నిర్వహించడం, చట్టబద్ధమైన దత్తత కార్యక్రమాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినారు. బాలల చట్టాలు పరిరక్షణ కోసం హెల్ప్ లైన్ నెంబర్లు 100 ,108,1098 ఉపయోగించుకోవాలని తెలిపినారు ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన "సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం" కార్యక్రమంలో మానవ అభ్యుదయ అధ్యయన సంస్థ ఆచార్య రమేష్ గురూజీ పాల్గొని విద్యార్థులకు ఏకాగ్రత జ్ఞాపకశక్తి చదువుపై శ్రద్ధ సృజనాత్మక శక్తి పెరిగే ఆలోచన విధానాలను వివరించారు. చదువుతోపాటు సంస్కారం ముఖ్యమని, అమ్మ నాన్న గురువులు అతిథులను గౌరవించడం గురించి విద్యార్థులకు తెలియజేసినారు. మానవతా విలువలు, జీవిత సత్యాలు, సేవా నాయకత్వ లక్షణాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రారంభించిన పనిని మధ్యలో వదిలేయకుండా 100% పూర్తిచేసే అలవాటును విద్యార్థులు సాధన చేయాలని తెలిపారు. కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాడ మండల విద్యాధికారి ఎండి .సలీం షరీఫ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



**విజయవాడ** విజయవాడ సమీపంలోని పిన్నమనేని సిద్ధార్థ కాలేజ్ దగ్గర, ఫ్లై ఓవర్ వద్ద బైక్ పై వెళ్తున్న వృద్ధ దంపతులను లారీ ఢీకొంది. అదే సమయంలో ఆ దారిలో వెళ్తున్న క్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఆ సంఘటన చూసి తక్షణమే స్పందించారు. వెనువెంటనే తన కాన్వాయ్ ఆపి, ప్రమాద బాధితులను దగ్గరుండి అంబులెన్స్ లో హాస్పిటల్ కు పంపారు. తరువాత విజయవాడ ప్రభుత్వాసుపత్రి సిబ్బందితో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని మంత్రి ఆదేశించారు.

## గ్రామాభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**భైంసా** నిర్మల్ జిల్లా భైంసా మండలం హంపోలి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, వివో బిల్డింగ్, వివో షెడ్ నిర్మాణాలకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమిపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం నర్సాపూర్-జి మండలంలోని న్యూ డోంగర్ గావ్, ఓల్డ్ డోంగర్ గావ్ గ్రామాల్లో మహిళా సమైక్య సంఘ భవనాల నిర్మాణాలకు భూమిపూజలు నిర్వహించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. మహిళా సంఘాల బలోపేతానికి అవసరమైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో నాగులంచ భుజంగరావుకు పీహెచ్.డీ.



**పటాన్ చెరు,** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి భుజంగరావు నాగులంచ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఆర్ పి, ఎచ్పీఎల్సి, ఎల్ సి ఎం ఎస్, ఓ బి డీ విధానాల ద్వారా ఔషధ మోతాదు రూపాలలో జన్యు విష మలినాలు, ఐసోమర్లు, విఘటన ఉత్పత్తులను అంచనా వేయడానికి, స్థిరత్వాన్ని సూచించే పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఔషధాలలో ఉండే మలినాలను కచ్చితంగా విశ్లేషించడానికి, పటిష్టమైన, నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విశ్లేషణా పద్ధతులను అభివృద్ధి చేయడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియ జేశారు. డాక్టర్ భుజంగరావు సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, తదితరులు అభినందించారు

## గజ్వేల్ ఘటనతో కాంగ్రెస్ మరింత దిగజారింది

**- గోడలపై బలవంతపు ఫోటోలు - ప్రజాస్వామ్యంపై దాడి**

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రామన్నపేట గ్రామ సర్పంచ్ : చింతలపల్లి కవిత - వెంకట్ రెడ్డి**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, రామన్నపేట గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి కవిత - వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గజ్వేల్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసి ఆస్తి ధ్వంసం చేయడంతో పాటు గోడలపై బలవంతంగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఎన్నికల ఫలితాలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ ఈ దౌర్జన్యానికి పాల్పడిందని విమర్శించారు. క్యాంప్ కార్యాలయాల్లో ఇలాంటి చర్యలకు ఎలాంటి నిబంధనలూ లేవని స్పష్టం చేశారు. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తూ, ప్రజల మద్దతు గెలుచుకోవాలి గానీ బలవంతపు రాజకీయాలకు దిగకూడదని సూచించారు.

## ఫీజు రీయింబర్స్మెంట్‌పై హైకోర్టు సూచన పునర్విమర్శించాలి

**- బీసీసంఘం నేతలు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేయాలని హైకోర్టు చేసిన మధ్యంతర సూచనను పునరాలోచించాలని బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. నాలుగు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.8,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి కళాశాలలు, విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని కోరారు. పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఈ పథకాలపై ఆధారపడుతున్నందున ముందుగా ఫీజులు చెల్లించడం సాధ్యం కాదని తెలిపారు. రాష్ట్ర వాటా విడుదల చేయక కేంద్ర నిధులు వెనక్కి వెళ్లిన అంశంపై కూడా స్పందించి, వెంటనే వాటిని తిరిగి తెప్పించాలని కోరారు. విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి, నాణ్యమైన విద్యా సదుపాయాలు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి ని నేతలు కోరారు.

# అందరి ఆరోగ్యం కోసం అతడి ఆరాటం

**మంచి మంచి మందులు కాదు కావాల్సింది మంచి తిండి ఆరోగ్య ప్రధానిగా సాంప్రదాయ గానుగ నూనె**

**(దుర్గం విజయ్ బాబు - ప్రశ్న న్యూస్ బ్యూరో)**





ప్రతి ఒక్కరూ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడంతో అనేక రకాల అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. తీరిక లేని పనుల కారణంగా శరీరంలోని శక్తి అంతా కరిగిపోతుంటే, సరైన తిండి తినకపోవడం వల్ల లేనిపోని రోగాలు వచ్చి ఆసుపత్రుల్లో లక్షల రూపాయలు పోగొట్టుకున్న తర్వాత గాని ప్రజలకు తెలియడం లేదు. అందుకే ప్రజల ఆరోగ్యం కోరుకునే డాక్టర్లు మంచి మంచి మందులు కాదు కావాల్సింది మంచి తిండి తినండి అని ప్రజలను బతిమిలాడుతున్న ఘటనలు చూస్తున్నాం.

### మంచి మంచి మందులు కాదు కావాల్సింది మంచి తిండి

20 ఏళ్ల సంసార జీవితంలో తోడు నీడగా ఉన్న ఇల్లాలు అనారోగ్యం పాలై మంచానపడ్డ భార్యను చూసి కన్నీరు మున్నేరుగా విలపించి ఎన్నో ఆస్పత్రులలో చికిత్స చేయించిన నయం కాకపోవడంతో ఎలాగైనా తన ఆరోగ్యం బాగు చేయించాలన్న సంకల్పంతో చివరికి కరీంనగర్ లోని టైమ్స్ న్యూరో కేర్ డాక్టర్ విక్రాంత్ ఠాకూర్ సింగ్ ను సంప్రదించారు. సార్ మంచి మంచి మందులు ఇచ్చి భార్యను బాగు చేయండి అని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మడిగ కుమార్ ప్రాధేయపడ్డాడు. పద్మను పరీక్షించిన డాక్టర్ విక్రాంత్ ఠాకూర్ సింగ్ ఈమెకు మంచి మంచి మందులు కాదు మంచి మంచి తిండి పెట్టు అని సలహా ఇచ్చాడు. అతని మాటలను ఆచరణలోకి తీసుకున్న మడిగే కుమార్ తన భార్య పద్మకు మంచి తిండిని అందించాడు. ఎన్నో లక్షల రూపాయలు ఆస్పత్రిలో పెట్టిన నయం కానిది. తక్కువ ఖర్చుతో తన భార్య ఆరోగ్యాన్ని బాగు చేసిన డాక్టర్ విక్రాంత్ ఠాకూర్ సింగ్ మాటలను ప్రేరణగా తీసుకొని, తను ఎంత బాధపడ్డాడు ఇతరులు ఎవరు కూడా అనారోగ్యం పాలై బాధపడొద్దు అని, గానుగ నూనె తయారీ కేంద్రాన్ని స్థాపించాడు. ప్రజల ఆరోగ్యానికి కల్తీ నూనెలే కారణమని గ్రహించి సాంప్రదాయ గానుగ నూనె వాడమని సలహా ఇచ్చిన డాక్టర్ విక్రాంత్ ఠాకూర్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని తన కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు, ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడడం కోసం అప్పు చేసి మరి కలెక్టరేట్ కుతవేటు దూరములో గానుగ నూనె తయారీ కేంద్రాన్ని స్థాపించినట్లు మడిగ కుమార్ తెలిపాడు. ఎద్దుల సాయంతో గానుగ ఆడించి నువ్వులు, పల్లీలు, పొద్దుతిరుగుడు, కుసుమను నూనెగా తయారు చేసేవారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో రిఫైన్డ్ చేసిన ప్లాస్టిక్ కవర్లలో లభించే నూనెలు వచ్చి ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నాయి. తినే నూనెలో పోషకాలు తగ్గడంతో ప్రజలు వ్యాధుల బారిన పడాల్సి వస్తోంది. దీంతో మళ్లీ పాత పద్ధతులతో చెక్క గానుగ నూనె అందుబాటులోకి రావడంతో ఆ నూనెలను ఉపయోగించేందుకు ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారు. పల్లీ, నువ్వులు, కొబ్బరి, పొద్దుతిరుగుడు, కుసుమ లాంటి వాటితో సంప్రదాయ పద్ధతి ద్వారా నూనెను తయారుచేయడంతో వాటిని ఎక్కువగా వినియోగించేందుకు మట్నగ్గు చూపుతన్నారు.

### సువాసనలు వెదజల్లే వాసన అత్యధికంగా ఉన్న పోషకాలు

ఎద్దుల సాయంతో గానుగ నూనెలను తక్కువ ఉష్ణోగ్రతల వద్ద తయారు చేస్తారు. అందుకే వాటికి చక్కటి రుచి, సువాసనతో పాటు పోషకాలు చెక్కు చెదరకుండా ఉంటాయి. సహజంగా నూనె గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ - ఈ, ఒమేగా- 3 , ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్లు, బయోఫ్లెవనాయిడ్లు మొదలైనవన్నీ గానుగ నూనెల్లో పుష్కలంగా ఉంటాయి. అందువల్ల గానుగ నూనెలపైపు ప్రజలు మట్నగ్గు చూపుతున్నారు.

### అధిక ధర అధిక పోషకాలు

సాధారణంగా మార్కెట్‌లో లభించే పల్లీ నూనె కిలో రూ. 180 వరకు ఉంది. మార్కెట్‌లో పల్లీల ధర రూ.180 ఉంటే పల్లీ రిఫైన్డ్ ఆయిల్ షాపుల్లో రూ.160 నుంచి రూ.180కి లభిస్తుంది. గానుగ పట్టిన నూనె కేజీ రూ.400 కు లభిస్తుంది. గానుగ నూనెను సంప్రదాయ పద్ధతిలో తయారు చేస్తారు. వీటిలో వాడే పరికరాలు రోకలిదుడ్డు, రోలు చెక్కతో చేసినవే కావడంతో నూనె వేడెక్కకుండా పోషకాలు అలాగే ఉంటాయి. 20 కేజీల పల్లీలతో 8 కిలోల స్వచ్ఛమైన నూనె తయారవుతుంది.

దీనికి తోడు మార్కెట్‌లో దొరికే సాధారణ పల్లి నూనెను గ్రేడింగ్ చేసిన పల్లీలు కాకుండా అన్ని రకాలు, అన్ని పరిమాణాలతో ఉన్న గింజలను మిల్లింగ్ చేస్తారు. దీంతో పల్లి నూనె ఎక్కువ వస్తుంది. గానుగ పద్ధతిలో తక్కువ నూనె రావడమే కాకుండా, నాణ్యమైన పల్లీలను ఒకే పరిమాణంలో ఉండే గింజలనే వాడాల్సి ఉంటుంది. దీంతో గానుగ నూనె ధర సాధారణ నూనెల ధర కంటే ఎక్కువగా ఉంటుంది.

## వేములవాడ రైల్వే బాధితుల వినతి పరిహారం పెంచాలని డిమాండ్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రతిపాదిత రైల్వే లైన్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న నాంపల్లి, శాత్రాజుపల్లి, లక్ష్మీపురం, అయ్యోరుపల్లి వార్డుల బాధితులు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ భూములను రికార్డుల్లో 'వ్యవసాయ భూములు'గా నమోదు చేయడంతో నష్టపరిహారం తక్కువగా వస్తోందని తెలిపారు. కష్టపడి సంపాదించి కొనుగోలు చేసిన భూములకు ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం సరైన పరిహారం ఇవ్వాలని, వాటిని 'వ్యవసాయేతర భూములు'గా గుర్తించాలని కోరారు. తమలో చాలా మంది నిరుపేద కుటుంబాలకు చెందినవారేనని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్ సరఫరా బలోపేతానికి రూ. 10 కోట్లతో ప్రణాళిక

**- వేసవికి సిద్ధమవుతున్న విద్యుత్ శాఖ**

**- "ప్రజా బాట"లో సమస్యల పరిష్కారానికి హామీ**

**- టీ.జీ.ఎన్.పీ.డీ.సీ.ఎల్. చీఫ్ ఇంజనీర్ : అశోక్ కుమార్**



వేములవాడ /సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరంతర విద్యుత్ సరఫరా కోసం చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్),ఎన్.పీ.డీ.సీ.ఎల్. అశోక్ కుమార్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించి క్షేత్ర పరిశీలన చేశారు. సుమారు రూ.10 కోట్ల విలువైన సామగ్రిని సిద్ధం చేసి, ఓవర్లోడ్ ఉన్న ప్రాంతాల్లో అదనపు డీటీఆర్ లు ఏర్పాటు చేసి వోల్టేజ్ సమస్యలను తగ్గించాలని నిర్ణయించారు. ఎస్.సీ.ఎల్. ఆదేశాల ప్రకారం 1 కి.మీ పరిధిలో హెచ్.టి /ఎల్.టి లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉచితంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పనులను వేగవంతం చేసి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి ఆదేశించారు. "ప్రజా బాట" కార్యక్రమంలో వినియోగదారుల సమస్యలు తెలుసుకొని తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్.ఈ.బిక్షపతి,డీ.ఈ. అంజయ్య (సిరిసిల్ల),డీఈ వెంకటరమణ (వేములవాడ)తో పాటు ఏ.డీ.ఈ లు,ఏ.ఈ.లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చర్యలు రాజకీయ దౌర్జన్యానికి నిదర్శనం

**- బీఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం యూత్ సెల్ ఉపాధ్యక్షులు : భక్తు విజయ్ కుమార్**

**- గజ్వేల్ ఘటనను తీవ్రంగా ఖండించిన భక్తు విజయ్ కుమార్**



చొప్పదండి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ గజ్వేల్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేయడం, గోడలపై బలవంతంగా ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటోలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి అని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు దిగిందని ఆరోపించారు. ఈ ఘటనపై బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాలి గానీ, గోడలపై బలవంతపు ఫోటోలతో కాదు అని ఆయన పేర్కొన్నారు.

## తహసీల్దార్ సర్టిఫికెట్ పై సర్పంచ్ అనుముల భాస్కర్ అభ్యంతరం

**- విచారణ కోరుతూ కలెక్టర్ కు ఫిర్యాదు**

**- సర్టిఫికెట్ జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- గ్రామ పంచాయతీ ఆస్తిని కాపాడాలి**

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో దేవాలయ ఆస్తిపై వివాదం చెలరేగింది. బోయినిపల్లి తహసీల్దార్ జారీ చేసిన సర్టిఫికేట్ నం. బి /234/2026 (31-03-2026)ను రద్దు చేయాలని నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, పలువురు గ్రామస్తులు,బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల నిధులతో నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం గ్రామపంచాయతీ ఆస్తి అని, అయితే అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తప్పుడు సమాచారం ఇచ్చి వ్యక్తిగత ఆస్తిగా చూపించారని ఆరోపించారు. సరైన విచారణ లేకుండా రెవెన్యూ అధికారులు సర్టిఫికేట్ జారీ చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో సర్టిఫికేట్‌ను రద్దు చేసి,సర్టిఫికెట్ జారీ చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అనుముల భాస్కర్ కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,పార్టీ బోయినిపల్లి మండల అధ్యక్షులు కత్తెరపాక ఉమా కొండయ్య, మాజీ వైస్ ఎంపిపి కొనుకటి నాగయ్య, ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దివ్యాశీస్సులతో పాదయాత్ర విజయవంతం




మెట్‌పల్లి (ప్రశ్న న్యూస్) హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా,మెట్‌పల్లి అభయహస్త హనుమాన్ ఆలయం నుంచి ముగ్గురు భక్తులు కొండగట్టు పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. మాదస్తు శంకర్, పోతుగంటి నాగరాజ్, కొత్తపల్లి రవి గురువారం సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్ర ప్రారంభించి, శుక్రవారం మధ్యాహ్నానికి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో అంజన్నను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ---పోతుగంటి నాగరాజ్ 20వ సారి, మాదస్తు శంకర్ 14వ సారి, కొత్తపల్లి రవి మొదటిసారి ఈ పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఇలాంటి పాదయాత్రను పూర్తి చేయడానికి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు, కృపా కటాక్షం తప్పనిసరిగా ఉండాలని వారు అన్నారు. మండుటెండలోనూ భక్తిశ్రద్ధలతో యాత్ర పూర్తి చేసిన వారిని మిత్రులు, ఆప్తులు, శ్రేయోభిలాషులు అభినందిస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## నీటి సమస్య పరిష్కరిస్తాం

**మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్**



పటాన్‌చెరు( ప్రశ్న న్యూస్ ) గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో తాగునీటి సమస్యలను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులోని పలు కాలనీల్లో పర్యటిస్తూ నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను స్థానిక మహిళలను అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పైపులైన్ల లీకేజీలను వెంటనే అరికట్టాలని, ప్రతి ఇంటికీ నిరంతరాయంగా సరఫరా అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సారెడ్డి వెంకట్రామ్ రెడ్డి , పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# జపాన్ వేదికపై మరోసారి మెరవనున్న రష్మిక మందన్న...

**- చరిత్ర సృష్టించిన నేషనల్ క్రష్**

నేషనల్ క్రష్ రష్మిక మందన్న అంతర్జాతీయ వేదికలపై మరోసారి భారత గౌరవాన్ని చాటారు. జపాన్‌లో జరిగే ప్రతిష్టాత్మక క్రంచీరోల్ యానిమే అవార్డ్స్‌లో వరుసగా రెండోసారి ప్రెజెంటర్‌గా ఎంపిక కావడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఇప్పటికే 2024లో ఈ అవార్డుల వేదికపై మెరిసిన రష్మిక... ఇప్పుడు మళ్లీ అదే వేదికపై కనిపించబోతున్నారు. దీంతో ఈ అవార్డ్స్‌లో రెండుసార్లు ప్రెజెంటర్‌గా వ్యవహరించిన తొలి భారతీయ సినీ సెలబ్రిటీగా ఆమె చరిత్ర సృష్టించారు.ఈసారి క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 10వ ఎడిషన్ మే 23న టోక్యోలో అంగరంగ వైభవంగా జరగనుంది. యానిమేటెడ్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లలో ప్రతిభ కనబరిచిన కళాకారులను సత్కరించే ఈ వేడుక ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంది.

ఈ వేడుకలో హాలీవుడ్‌కు చెందిన ప్రముఖులతో కలిసి రష్మిక విజేతలకు అవార్డులు అందజేయనున్నారు. ఆమె పాల్గొనడం వల్ల భారతీయ ప్రేక్షకుల్లో కూడా ఈ ఈవెంట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. పుష్ప సినిమాలో 'శ్రీవల్లి' పాత్ర ద్వారా రష్మిక మందన్నకు జపాన్‌లో విశేషమైన క్రేజ్ వచ్చింది. అక్కడి ప్రేక్షకులు ఆమె నటనకు ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో కూడా భారీగా అభిమానులను సంపాదించుకున్నారు.ప్రస్తుతం రష్మిక వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'మైసా', 'రణబాలి' వంటి భారీ అంచనాలున్న చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఆమె కెరీర్ మరో లెవెల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. రష్మిక మందన్న అంతర్జాతీయ వేదికలపై వరుస అవకాశాలు అందుకుంటూ గ్లోబల్ స్టార్‌గా ఎదుగుతున్నారు. భారతీయ నటీమణులకి ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు పెరుగుతున్నాయన్న దానికి ఆమె మరో ఉదాహరణగా నిలుస్తున్నారు.




## ఆది సాయికుమార్ కొత్త చిత్రం...

# 'సైరాభాను'

యంగ్ హీరో ఆది సాయికుమార్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. ఫణి కృష్ణ సిరికి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ''సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ఇటీవలే 'కె-ర్యాంప్' చిత్రంతో సంచలన విజయం అందుకున్న ప్రముఖ నిర్మాత రాజేష్ దండా తన హాస్య మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఆది సాయికుమార్ సరసన బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గులాబీ రంగు మేఘం, దాని కింద 'ప్రేమ, విశ్వాసం, విధికి సంబంధించిన ఒక సరదా ప్రయాణం' అనే ట్యాగ్‌లైన్‌తో రొమాంటిక్ ఫీల్‌ను కలిగిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఇది ఒక హిందూ-ముస్లిం ప్రేమకథ అని, వినోదభరితంగా సాగుతుందని తెలుస్తోంది. రాజమండ్రి, హైదరాబాద్ నగరాల నేపథ్యంలో కథ నడుస్తుంది. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిరణ్ అబ్బవరం, రామ్ అబ్బరాజు, కోన వెంకట్ తదితరులు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.'శంబాల'తో కెరీర్‌లో మంచి హిట్ అందుకున్న ఆది సాయికుమార్, ప్రస్తుతం కథాబలం ఉన్న కమర్షియల్ చిత్రాలను ఎంచుకుంటున్నారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## 'పెద్ది' వాయిదా

# పుకార్లకు చెక్..

**- రిలీజ్ డేట్‌పై ఫుల్ క్లారిటీ**



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల తేదీపై గత కొన్ని రోజులుగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ చిత్రం వాయిదా పడుతోందంటూ వచ్చిన ప్రచారానికి రామ్ చరణ్ స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టారు. అనుకున్న తేదీకే, అంటే ఏప్రిల్ 30నే 'పెద్ది' థియేటర్లలోకి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల 'రాకాస' సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు.వాస్తవానికి ఇంకా 20 రోజుల షూటింగ్, ఒక ఐటెం సాంగ్ చిత్రీకరణ మిగిలి ఉండటంతో సినిమా వాయిదా పడుతుందని ఫిలింనగర్‌లో జోరుగా ప్రచారం జరిగింది. దీనికి తోడు హనుమాన్ జయంతి సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో రిలీజ్ డేట్ లేకపోవడంతో ఈ అనుమానాలు మరింత బలపడ్డాయి. అయితే, ఈ పుకార్లలో వాస్తవం లేదని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం శరవేగంగా ప్యాచ్ వర్క్ పూర్తి చేస్తున్నామని, కేవలం వారం రోజుల్లోనే ఐటెం సాంగ్‌తో సహా మిగిలిన చిత్రీకరణను ముగించి, పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసే పనిలో నిమగ్నమయ్యామని మేకర్స్ తెలిపారు. విడుదలపై వస్తున్న ఊహాగానాలను డిస్ట్రిబ్యూటర్ వర్గాలు కూడా ఖండిస్తున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లు ఇప్పటికే ప్రమోషన్లు ప్రారంభించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ నెల 8వ తేదీ నుంచే 'పెద్ది' ఓవర్సీస్ అడ్వాన్స్ బుకింగ్స్ మొదలుకానున్నాయి. దీంతో ఏప్రిల్ 30న సినిమా రావడం దాదాపు ఖాయమైనట్లేనని స్పష్టమవుతోంది. శ్రీరామనవమికి విడుదలైన 'పహిల్వాన్' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.'రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్ చరణ్ నటిస్తున్న పూర్తిస్థాయి గ్రామీణ క్రీడా నేపథ్య చిత్రం కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ 'అచ్చియ్యమ్మ'గా కథానాయిక పాత్ర పోషిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ 'గౌర్నాయుడు'గా, జగపతి బాబు 'అప్పలసూరి'గా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నాయి.

## వీరభద్రుడి

# విశ్వరూపం



తమిళ అగ్ర హీరో సూర్య తాజా తమిళ చిత్రం 'కరుప్పు' తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో విడుదల కానుంది. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ప్రకాష్‌బాబు, ఎస్.ఆర్.ప్రభు నిర్మిస్తున్నారు. మే 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం తెలుగు టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సూర్య భారీ ఖడ్గాన్ని చేతపట్టుకొని పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. పేదల పక్షాన పోరాడి వారికి అండగా నిలబడే న్యాయవాదిగా ఈ సినిమాలో సూర్య కనిపించనున్నారు. సామాజిక, ఆధ్యాత్మిక అంశాల కలబోతగా యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. వీరభద్రుడిగా సూర్య విశ్వరూపం ప్రేక్షకులకు గూజ్‌బంప్స్ తెప్పిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సాయిఅభ్యంకర్, రచన-దర్శకత్వం: ఆర్జే బాలాజీ.

# సైరాభాను ప్రేమకథ



ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సైరాభాను' శుక్రవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఫణికృష్ణ సిరికి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బంధవి శ్రీధర్ కథానాయికగా నటిస్తున్నది. ముహూర్తపు సన్నివేశానికి హీరో కిరణ్ అబ్బవరం క్లాప్‌నివ్వగా, దర్శకుడు రామ్ అబ్బరాజు, సాయికుమార్ కెమెరా స్విఛాన్ చేశారు. రాజమండ్రి, హైదరాబాద్ నేపథ్యంలో సాగే హిందూ-ముస్లిం ప్రేమకథ ఇదని, ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెడతామని నిర్మాత రాజేష్ దండా తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రామ్‌రెడ్డి, సంగీతం: శేఖర్‌చంద్ర, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, సహనిర్మాత: కృష్ణకాంత్ పరుచూరి, రచన-దర్శకత్వం: ఫణికృష్ణ సిరికి.




# అదో గొప్ప సృజనాత్మక అనుభవం

గడిచిన నెలంతా తనకు మిశ్రమానుభూతుల్ని అందించిందంటూ సోషల్ మీడియా వేదికగా గత నెల అనుభవాలను నెమరువేసుకున్నది మలయాళ మందారం మాళవిక మోహనన్. 'త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో నేను నటిస్తున్న 'పాకెట్ నవల్' సినిమా షూటింగ్ గత నెలలోనే మొదలైంది. కోలీవుడ్‌లోని అత్యుత్తమ దర్శకుల్లో త్యాగరాజన్ ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సూపర్ డీలక్స్' చిత్రమంటే నాకెంతో ఇష్టం. ఇప్పుడు ఆయనతోనే పనిచేస్తున్నాను. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలచుకోవడం ఓ గొప్ప సృజనాత్మక అనుభవం. అలాగే.. షూటింగ్‌లో భాగంగా నెల రోజుల పాటు చెన్నైలోనే ఉన్నా. అంతకాలం ఇంటికి దూరంగా ఉండటం భారంగా అనిపించింది. రోజంతా షూట్‌లో పాల్గొని, రూమ్‌కి వెళితే ఒక్కదాన్నే లోన్లీగా ఫీలయ్యేదాన్ని. అప్పడప్పుడు నాకోసం ఇంట్లోవాళ్లు వచ్చేవారు. అప్పుడు మాత్రం రిలీఫ్ అనిపించేది. షూటింగ్ పుణ్యమా అని మహాబలిపురం దేవాలయాలను సందర్శించా. తమిళనాడు ఫుడ్‌ని ఇష్టంగా ఆరగించా. కొన్ని రోజుల

# 'బైకర్'పై నాగార్జున ప్రశంసల వర్షం...

## దర్శకుడు మావాడేనంటూ ట్వీట్




శర్వానంద్ హీరోగా, సీనియర్ నటుడు రాజశేఖర్ కీలక పాత్రలో నటించిన 'బైకర్' చిత్రంపై అగ్ర నటుడు అక్కినేని నాగార్జున ప్రశంసల వర్షం కురిపించారు. ఏప్రిల్ 3న విడుదలై మంచి టాక్‌తో ప్రదర్శితమవుతున్న ఈ సినిమాను వీక్షించిన ఆయన, తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "కుటుంబ భావోద్వేగాలు, బంధాలను 'బైకర్' చిత్రం చాలా అందంగా సెలబ్రేట్ చేసింది. ముఖ్యంగా రేసింగ్ సన్నివేశాలు, క్లైమాక్స్ తప్పక చూడాలి. సాంకేతికంగా సినిమా ఎంతో ఉన్నతంగా ఉంది" అని నాగార్జున పేర్కొన్నారు. ఈ చిత్ర దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకరపై నాగార్జున ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. "అభిలాష్ మా అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా విద్యార్థి కావడం నాకు చాలా గర్వంగా ఉంది. ఇంత పరిణతితో ఈ కథను తెరకెక్కించినందుకు దర్శకుడికి, చిత్ర బృందానికి నా అభినందనలు" అని తెలిపారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రానికి స్టార్ హీరో నుంచి ప్రశంసలు దక్కడంతో చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

# స్వరాలను సరి చేసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్లు

## - త్వరలోనే తీపి కబురు వింటారా.?



**(జె. సతీష్ - ప్రశ్న న్యూస్)**

వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేయనుందని వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగా మంత్రిమండలిని విస్తరించనున్నారని తెలుస్తోంది. అందుకే మంత్రిపదవి ఆశిస్తున్న నేతలంతా తమ స్వరాలను సవరించుకుంటున్నారు. మంత్రివర్గ రేసులోనే ఇతర కీలకమైన పదవుల జాబితాలో పేరు ఉండేలా అధిష్ఠానం దృష్టిలో పడేందుకు తెగ ఆయాస పడుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ నుంచి విజయశాంతి, సంజయ్, ప్రేమ్‌సాగర్‌రావు, అనిరుద్ రెడ్డి ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది ఈ తిరుగుబాటు లిస్ట్‌లో చేరుతున్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డిపై కోపంతో జీవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. అదే బాటలో మరికొందరు ఉన్నారని ఆయన చెబుతున్నారు. మొత్తాన్ని మంత్రిపదవుల ప్రస్తావన వచ్చినప్పుడల్లా ఇలాంటి ప్రయత్నాలు జరగడం కాంగ్రెస్‌లో సర్వసాధారణమైపోయింది.

### నిప్పు పెట్టిన రాజగోపాల్ రెడ్డి

అసంతృప్తి బాంబుకు నిప్పు పెట్టింది మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నేరుగా రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. మొన్నటి వరకు ఆయన ఒక్కడే ఈ లిస్ట్‌లో ఉన్నాడని అనుకున్నారు కానీ, కాలం గడిచే కొద్దీ నాయకుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. పదవుల ఆశ చూపి తనను బీజేపీ నుంచి రప్పించారని, ఇప్పుడు పదవులు ఇవ్వడం లేదని, నియోజకవర్గంలో అభివృద్ధికి డబ్బులు కూడా ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. చివరకు ఆయన ముఖ్యమంత్రి కుర్చీకే ఎసరు పెడతానంటూ గట్టిగానే చెప్పారు. ఇలా సమయం వచ్చినప్పుడల్లా అధికార పార్టీలో ప్రతిపక్షంలా రేవంత్ రెడ్డిని గుచ్చుతూనే ఉన్నారు. ఈ దఫా మంత్రివర్గంలో చోటు లభించకపోతే మాత్రం ఆయన కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజగోపాల్ రెడ్డి సన్నిహితులు చెబుతున్నారు.

### రాములమ్మ రగడ

తర్వాత స్థానంలోకి తాజాగా వచ్చారు రాములమ్మ విజయశాంతి. ఎమ్మెల్సీగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత చాలా కాలంగా సైలెంట్‌గా ఉన్నారు.
ఇప్పుడు వైలెంట్‌గా పెద్ద అస్త్రాన్నే పట్టుకొని వచ్చారు. ఆ విషయంపై ఇక్కడా అక్కడా మాట్లాడకుండా ఏకంగా మండలిలోనే లేవనెత్తారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నించారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని నిలదీశారు. ఉద్యమకారుల సమస్యలను ప్రస్తావిస్తూనే తాను కూడా ఆశావహుల రేసులోకి వచ్చేశారు. ఆమెను సైలెంట్ చేసే ప్రయత్నాలు చేస్తున్నరో లేదే తెలియదు కానీ వాటిపై దృష్టి పెట్టకుంటే మాత్రం వచ్చే ఎన్నికల నాటికి అదే పెద్ద ఇష్యూ కానుంది. లేకుంటే వారి హామీలు అమలు చేస్తే విజయశాంతిని సైడ్ చేయవచ్చు. దీన్ని ఎలా డీల్ చేస్తారో చూడాలి.

### ప్రేమగా ఫైర్ అయిన ప్రేమ్‌సాగర్

మరో సీనియర్ నేత ప్రేమ్‌సాగర్ కూడా సీనియర్లకు గౌరవం దక్కడం లేదనే పాయింట్‌పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సమక్షంలోనే విమర్శలు చేశారు. ఏ విషయంలో కూడా తమను పట్టించుకోవడం లేదని ఇది మంచి పద్ధతి కాదన్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం చేయొద్దని హెచ్చరించారు. పార్టీ ప్రగతిలో వారిదే కీలక పాత్ర అని సూచాయిగా చెప్పారు.

### డీఎస్ కుమారుడి అసహనం

ఇప్పుడు ఇంకో సీనియర్ నేత కూడా తన గళాన్ని గట్టిగానే వినిపిస్తున్నారు. పార్టీని వీడిపోతానంటూ చెబుతున్నారు. ఆయనే డీఎస్ కుమారుడు డీ సంజయ్. డీఎస్‌కు ఇద్దరు కుమారులు. ఇందులో ఒకరు డీ అరవింద్‌కుమార్. ప్రస్తుత నిజామాబాద్ ఎంపీ. ఇంకో కుమారుడు సంజయ్. ఈయన గతంలో నిజామాబాద్ మేయర్‌గా పని చేశారు. పార్టీలో సీనియర్‌గా ఉన్న తనకు సరైన గుర్తింపు లేదని వాపోతున్నారు. అందుకే గౌరవం లేని చోట ఉండలేమంటూ శుక్రవారం మీడియాకు ఇంటర్వ్యూలు ఇచ్చారు. పార్టీ నేతలతో సమావేశమై తన దారి తాను చూసుకుంటానంటూ ప్రకటించారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కూడా సీరియస్‌గా తీసుకోనట్టు కనిపిస్తోంది. ఈ మధ్య వివాదాస్పద కామెంట్స్‌తో నిత్యం వార్తల్లో ఉంటున్న అనిరుద్ రెడ్డి కూడా ఈ జాబితాలో ఉన్నారని సమాచారం. అందుకే ఆయన చేస్తున్న కామెంట్స్ నేరుగా ప్రభుత్వంపై ప్రభావం చూపుతున్నాయి. కాంగ్రెస్‌కు కమిట్మెంట్‌తో పని చేస్తున్న వారిని పట్టించుకోవడం లేదని ఆయన అంటున్నారు. ఈయన మాత్రం తన మాటలతో మంటపుట్టిస్తూ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసేలా చేస్తున్నారు.

### సైలెంట్‌గా ఉన్న జగ్గారెడ్డి

జగ్గారెడ్డి కూడా అప్పట్లో స్వరాన్ని సవరించుకొని మళ్లీ సైలెంట్ అయ్యారు. సరైన గుర్తింపు లభించలేదని అప్పట్లో విమర్శలు చేసిన ఆయన కొన్ని రోజులుగా తనపని తాను చేసుకొని వెళు_న్నారు. మాస్ లీడర్‌గా పేరు ఉన్న ఆయన ఎలాంటి టర్న్ తీసుకుంటారో అన్న ఆసక్తి అనుచరులతోపాటు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉంది.

మంత్రివర్గం విస్తరణ ఆమడ దూరంలో ఉందని తెలుసుకునో లేదా వేరే అవకాశాలు ఎదురు చూస్తున్నాయనో చాలా మంది నేతలు తమ స్వరాలను సరి చేసుకుంటున్నారు. అందుకే అంసతృప్తితో ప్రభుత్వంపై, అధినాయకత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే చాలా కాలంగా అసంతృప్తితో విమర్శుల చేసీ చేసీ అలసిపోయిన జీవన్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. కారు ఎక్కేందుకు ఆయన గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నట్టు పొలిటికల్ సర్కిల్‌లో ప్రచారం సాగుతోంది.

# ఆపరేషన్ 'మేడ్చల్ ఓఆర్ఆర్'

- నకిలీ విత్తన మాఫియా గుట్టురట్టు - క్యాబేజీ లోడ్ కింద రూ.30 లక్షల అక్రమ దందా
- కర్నూల్ టు నాగ్‌పూర్.. రూ. 30 వేల కోసం కక్కుర్తి
- పట్టుబడినవారు పాత నేరస్థులు - వివరాలు వెల్లడించిన కుత్బుల్లాపూర్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి
- రైతుల వెన్ను విరిచే అక్రమ దందాల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం : పోలీసులు
- ప్రతిభ కనబరిచిన ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసు బృందాలను అభినందించిన ఉన్నతాధికారులు








**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** అమాయక రైతుల జీవితాలతో చెలగాటమాడుతూ, నిషేధిత విత్తనాలను పోలీసుల కళ్లు గప్పి క్యాబేజీ లోడ్ ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న సుమారు ముప్పై లక్షల రూపాయల విలువైన నిషేధిత బీజీ-III పత్తి విత్తనాలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. కుత్బుల్లాపూర్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి నేతృత్వంలో కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ, మేడ్చల్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. శనివారం తన కార్యాలయంలో డీసీపీ నంద్యాల కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం మేడ్చల్ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 6 సమీపంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. అటుగా వచ్చిన ఏపీ 39 వీఈ 4038 నంబరు గల మహీంద్రా బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా పైన క్యాబేజీ సంచులు కనిపించాయి. అయితే పోలీసులకు అనుమానం వచ్చి లోతుగా తనిఖీ చేయగా, ఆ క్యాబేజీ సంచుల కింద దాచిన మూడు వేల కిలోల నిషేధిత పత్తి విత్తనాలు బయటపడ్డాయి. పట్టుబడిన విత్తనాల విలువ మార్కెట్‌లో సుమారు రూ. 30 లక్షలు ఉంటుందని అంచనా. ఈ విత్తనాలతో పాటు రవాణాకు ఉపయోగించిన రూ. 8 లక్షల విలువైన బొలెరో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా రూ. 38 లక్షల విలువైన సొత్తును సీజ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

### కర్నూల్ టు నాగ్‌పూర్.. రూ. 30 వేల కోసం కక్కుర్తి

ఈ అక్రమ దందాకు కర్నూలు జిల్లా కోస్గి మండలానికి చెందిన మగులూరి సాంబశివరావు మాస్టర్ మైండ్‌గా వ్యవహరించాడు. పత్తి విత్తనాలను కర్నూలు నుండి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు తరలించేందుకు అదే ప్రాంతానికి చెందిన వాహన యజమాని నరసింహులుతో రూ. 30 వేలకు బేరం కుదుర్చుకున్నాడు. డ్రైవర్ తలారి రమేష్‌తో కలిసి నరసింహులు ఈ సరుకును తరలిస్తుండగా పోలీసులు పక్కా ప్లాన్‌తో అదుపులోకి తీసుకున్నారు.

### పట్టుబడినవారు పాత నేరస్థులు

ఈ కేసులో పట్టుబడిన నిందితుల ప్రొఫైల్ చూసి పోలీసులు సైతం విస్మయానికి గురయ్యారు. పరారీలో ఉన్న సాంబశివరావు, పట్టుబడిన నరసింహులు ఇద్దరూ పాత నేరస్థులే. 2025లో సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన విత్తనాల స్మగ్లింగ్ కేసులోనూ వీరు నిందితులుగా ఉన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచడం వల్లే ఈ భారీ స్మగ్లింగ్‌ను అడ్డుకోగలిగామని డీసీపీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. నిందితులపై బిఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 318(4), ఈసీ చట్టం, విత్తనాల చట్టం-1966 మరియు ఈపీ చట్టం-1986 కింద కేసులు నమోదు చేశారు.

### రైతుల వెన్ను విరిచే అక్రమ దందాల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం : డీసీపీ నంద్యాల కోటిరెడ్డి

రైతుల వెన్ను విరిచే ఇటువంటి అక్రమ దందాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో



ప్రతిభ కనబరిచిన ఎస్ఓటీ మరియు మేడ్చల్ పోలీసు బృందాలను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారి సాంబశివరావు కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ డీసీపీ విశ్వప్రసాద్, అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శంకర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అద్దని సత్యనారాయణ, డి ఐ కిరణ్,

# అమరావతిపై జగన్ రెడ్డి అబద్ధపు లెక్కలు

### ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్




మంగళగిరి (ప్రశ్న న్యూస్) అమరావతి. పై జగన్ రెడ్డి అబద్ధపు లెక్కలు వేస్తున్నాడని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అమరావతి మీద జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాపు ప్రచారం గురించి మనం మాట్లాడకపోతే పార్లమెంట్‌లో మన విజయం పూర్తి కాదు. పార్లమెంట్‌లో అమరావతి బిల్లు చర్చ జరుగుతున్న నేపథ్యంలో జగన్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు తెర తీశారు. అమరావతి పేరు మీద భయాంకర స్కాం జరుగుతుంది.. ఇంతకన్నా స్కాం మరొటి ఉండదంటూ వైసీపీ మాట్లాడినప్పటికి ఎవరూ కూడా పట్టించుకోలేదు. ఒకవైపు అమరావతి బిల్లు మీద చర్చ జరుగుతున్న నేపథ్యంలో జగన్ రెడ్డి మాత్రం విషప్రచారం మాత్రం అపలేదు. జగన్ రెడ్డికి ఎవరూ స్క్రీప్ట్ రాసి ఇస్తారో తెలియదు కానీ, మీడియా ముందుకు రాగానే అలవోకగా అబద్ధాలు ఆడేస్తాడు. ఒక మాజీ సీఎం, పార్టీకి అధినేత అయి ఉండి ఒక అబద్ధాపు ప్రచారాలు చేయడం సరికాదు కాదా. రాజధాని అమరావతిని అవినీతి రాజధానిగా చేయాలని జగన్ రెడ్డి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తునే ఉన్నాడు.

# నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకుడు ఆరణి శ్రీనివాసులు

### ప్రజావాణి కి సరికొత్త నిర్వచనం చెప్పిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనవాణి కార్యక్రమం




తిరుపతి(ప్రశ్న న్యూస్) ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి తిరుమల దేవస్థానం శ్రీవారి పాదాల చెంత గల తిరుపతి అభివృద్ధి కోసం ప్రగతి కోసం భక్తుల కోసం నిరంతరం కృషి చేసిన చేస్తున్న ఏకైక నాయకుడుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రత్యేక గుర్తింపు పొందారు. నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకుడు ఎక్కడ ఏ సమస్య ఉన్నా సరే నేనున్నానని అభయం ఇస్తూ ప్రజల కోసం పని చేసే నిస్వార్థ సేవకుడు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కొన్నారు. తిరుపతి నగర అభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం చూపుతూ ప్రజావాణి కార్యక్రమానికి సరికొత్త నిర్వచనం చెప్పిన నిరంతర శ్రామికుడు ప్రజా సేవకుడు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అని కొనియాడారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు ప్రశంసలు అభినందనలు తెలుపుతూ సన్మానించారు సత్కరించారు. అడుగడుగునా అఖండ ఘన స్వాగతం పలుకుతూ జననిరాజనాలు పలుకుతున్నారు. ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. క్షేత్రస్థాయిలో జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు పర్యటించి సమస్యల్ని తెలుసుకుని జనవాణిలో అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఆర్వో రవి, డిప్యూటీ తాసిల్దార్ రామచంద్రయ్య, విద్యుత్ శాఖ ఏడి ఆంజనేయులు, ఏఈ ఉమాపతి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలలో తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారి ఆలయం, అనుబంధ ఆలయాలలో విశేష ఉత్సవాలు



తిరుపతి (ప్రశ్న న్యూస్ )ఏప్రిల్ 10, 17, 24 తేదీలలో శుక్రవారం సందర్భంగా సాయంత్రం 6 గం.లకు తిరుచ్చి ఉత్సవం.ఏప్రిల్ 11న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గం.లకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.
ఏప్రిల్ 30 నుండి మే 02వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు, వసంతోత్సవం సందర్భంగా ఏప్రిల్ 28న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 29న అంకురార్పణ శ్రీ ఆంజనేయ స్వామి మూలవర్లకు అభిషేకం.జరగనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం ఈ సందర్భంగా తెలిపారు.

# లొడ్డబద్ర గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో : ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస(ప్రశ్న న్యూస్) నియోజకవర్గం పలాస మండలం లొడ్డబద్ర గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు ఈ సందర్భంగా పలాస మండలం పరిధిలో 380 మందికి రాజ్యముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ మనకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తులను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇబ్బంది పెట్టకుండా ఏ నాయకుడు ఫోటో లేకుండా పట్టాదారు పుస్తకాలు ఇవ్వడం జరిగింది 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ పాలనలో రీ సర్వే పేరుతో మొత్తము రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి మరల పట్టాదారు పాస్ పుస్తకాలను తన ఫోటోలు ప్రతి పేజీలో ముద్రించి వైసిపి రంగులతో పుస్తకాలను ఇవ్వడం జరిగింది దీనితో రైతులలో చాలా అభద్రతాభావము ఏర్పడింది వీటిని మధ్యలో ఎవరైనా అన్యాక్రాంతం చేయడానికి అవకాశం ఉంటదని భయపడటం కూడా జరిగింది గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు స్పష్టమైనటువంటి హామీ ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ రద్దుచేసి రాజముద్రతో కూడిన మీ యొక్క భూ రికార్డులను సరిచేస్తూ మీ చెంతకు తీసుకొచ్చి ఇవ్వడం జరుగుతుందని మాట ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు రైతులందరికీ అత్యంత పారదర్శకంగా ముద్రించిన ఈ పుస్తకాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ తహసిల్దార్ , ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు , గ్రంథాలయ చైర్మన్ పీరి కట్ల విఠల్ , లోడగల కామేష్ , కుత్తుం లక్ష్మణ్ , దువ్వాడ సంతోష్ నాయుడు , వంకల కూర్మా రావు , ఇతర నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా

## అధికారుల కనుసైగలతోనే అక్రమాలు..?

- ఫోన్ ఎత్తని డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్
- ప్రతినెల మామూళ్లతో అటువైపు చూడని అధికారులు
- ప్రజలు ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకో అంతే
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపం


ప్రజాప్రశ్న
మాజీమంత్రి హరీష్ రావు ఇలాకాలో అక్రమ రేషన్ బియ్యం దందా





సిద్దిపేట (ప్రశ్న న్యూస్) అక్రమ రేషన్ బియ్యం దందాలో సివిల్ సప్లై అధికారుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాక్షాత్ జిల్లా సివిల్ సప్లై అధికారి కనుసైగల్లోనే ఈ అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోందన్న ఆరోపణ వినిపిస్తున్నాయి. అందుకోసమే ఏమో ఎన్నిసార్లు ఫోన్ చేసినా జిల్లా అధికారి అసలు ఫోన్ ఎత్తకపోవడం పత్రికల్లో కథనాలు వచ్చిన పట్టించుకోకపోవడం చూస్తుంటే పరిస్థితి అర్థం అవుతుంది అధికారుల పాత్ర ఎంత ఉందో.? దాడులు చేయరు.? కేసులు వేయరు.? కఠిన చర్యలు అసలే తీసుకోరు కేవలం నెలనెల మామూళ్లు ఇస్తే చాలు అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యం పథకం సిద్దిపేట జిల్లాలో దుబ్బాక నియోజకవర్గంలో పూర్తిగా దారి తప్పుతోంది. అర్హులైన లబ్ధిదారులకు చేరాల్సిన బియ్యం మధ్యలోనే మాయం అవుతూ, అక్రమ దందాగా మారుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్వింటాళ్ల కొద్దీ రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నప్పటికీ, బాధ్యత వహించాల్సిన సివిల్ సప్లై అధికారులు మాత్రం కనీస చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల కనుసైగల్లోనే దందా.?

సిద్దిపేట నియోజకవర్గంలోని పలు గ్రామాలు, పట్టణాల్లో ముఖ్యంగా దుబ్బాక నియోజకవర్గం లోని రాయపోలు మండల్ రామారం గ్రామంలో రైస్ మిల్ల పేరుతో జోరుగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి ఈ దందా చేస్తూ పెద్ద మాఫియాగా మారారని ప్రస్తుతం జిల్లా డాన్లుగా చలామణి అవుతున్నారని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. డీలర్లు, మధ్యవర్తులు కలిసి పేదలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని భారీగా నిల్వచేసి, మార్కెట్‌లో విక్రయిస్తున్నారని సమాచారం. అంతా బహిరంగంగా జరుగుతున్న ఈ వ్యవహారం అధికారులకే తెలియకుండా జరుగుతోందా.? లేక వారి కనుసైగలతోనే సాగుతోందా.? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫిర్యాదులు, పత్రికల్లో వార్తలు, స్పందన శూన్యం

అక్రమ రేషన్ బియ్యం దందాపై ఇప్పటికే పలు మార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా, ప్రజలు ఫిర్యాదులు చేసినా జిల్లా సివిల్ సప్లై అధికారి స్పందించకపోవడం గమనార్హం. దందాను అరికట్టాల్సిన బాధ్యత ఉన్న సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమాలు మరింత పెరిగిపోయాయని ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అనుచరులం అంటూ రాయపోలు మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందా జోరుగా చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### క్వింటాళ్ల కొద్దీ బియ్యం పక్కదారి..

ప్రతి నెల ప్రభుత్వ గోదాముల నుంచి పంపిణీ అవుతున్న రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో లబ్ధిదారులకు చేరకుండా మాయమవుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కొంత బియ్యం డీలర్ల వద్దే నిల్వ ఉండగా, మరికొంత మధ్యవర్తుల ద్వారా బయట మార్కెట్‌కు తరలిపోతున్నట్టు తెలుస్తోంది. దీనివల్ల నిజంగా అవసరమైన పేద కుటుంబాలు నష్టపోతున్నాయి. ఏప్రిల్ నెలలో మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఒకేసారి ఇవ్వడంతో జోరుగా ఈ అక్రమ రేషన్ బియ్యం దందా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ రైస్ మిల్లు పై లేదా రేషన్ బియ్యం దాచే గోదాములపై సివిల్ సప్లై అధికారులు వివరాలు తెలిసిన దాడులు చేయకపోవడం వెనక వాళ్ల హస్తం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. దుబ్బాక నియోజకవర్గం మండలం రామారము గ్రామం తో పాటు పరిసర ప్రాంతాలలో అక్రమ రేషన్ బియ్యం గోదాములు ఉన్నాయని దీనిపై స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించి కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

### మాఫియా చేతుల్లో ప్రభుత్వ పథకాలు..

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కొందరు కేటుగాళ్ల చేతుల్లో మాఫియా రూపం దాల్చుతున్నాయి. రేషన్ బియ్యం దందా ఒక భారీ అక్రమ వ్యాపారంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కొందరి సివిల్ సప్లై అధికారుల, రాజకీయ నాయకుల సహకారంతో ఈ దందా యదేచ్ఛగా కొనసాగుతున్నట్టు అనుమానాలు ఉన్నాయి.

### "మమ్మల్ని ఏం చేయలేరు" అంటూ మాఫియా రెచ్చగొట్టింపు..

సిద్దిపేట, రంగారెడ్డి, మల్కాజ్గిరి మేడ్చల్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణ అధికారులకు 'అమ్యామ్యాలు' ఇస్తున్నామని, తమపై ఎలాంటి చర్యలు తీసుకోలేరని బహిరంగంగానే చెప్పుకుంటున్నట్టు సమాచారం. ఈ ధైర్యం వారికి ఎక్కడి నుంచి వస్తోంది.? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా జిల్లా అధికారులే ఈ అక్రమాలకు సహకారం అందిస్తున్నట్లు అందుకోసమే దాడులు తనిఖీలు లేవని చర్యలు పూర్తిగా మరిచిపోయారని స్థానికులు మండిపడుతున్నారు.





### మంత్రి ఉత్తమ్ జోక్యం చేసుకోవాలనే డిమాండ్


తెలంగాణ వ్యాప్తంగా జోరుగా సాగుతున్న అక్రమ రేషన్ బియ్యం దందా వ్యవహారంపై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ దాడులు చేయడంతో పాటు అధికారుల అవినీతిపై ఏసీబీ అధికారులచే సమగ్ర విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, నిజమైన లబ్ధిదారులకు రేషన్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు చేస్తున్నారు.

# ఉద్యోగం కంటే అవినీతికే ప్రాధాన్యత

- ఎట్టకేలకు తుతూ మంత్రంగా కూల్చివేత
- రెండుసార్లు సీజ్ చేసిన "మామూళ్ల"తో తిరిగి నిర్మాణమైన భవనం
- ఎంఎంసి కమిషనర్ కు ఫిర్యాదు అందినందుకే చర్యలు తీసుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- రెండుసార్లు సీజ్ తొలగించిన ఇప్పటికీ కేసు నమోదు చేయడానికి అధికారుల నిర్లక్ష్యం

కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వంద్వ వైఖరి బహిర్గతం అయ్యింది. చేసే ఉద్యోగం కంటే లంచాలకే ప్రాధాన్యత ఇచ్చారన్న వాస్తవం అక్రమ నిర్మాణం కూల్చివేతలు తేటతెల్లమయింది. చర్లపల్లి ప్రాంతంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత వ్యవహారం మరోసారి కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికారులే పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కూల్చివేత పేరుతో నామమాత్రంగా గోడలకు రంధ్రాలు వేయడం కిటికీలు తీయడం చేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.


ప్రజాప్రశ్న
ఎమ్మెల్యే పేరుతో అక్రమ నిర్మాణం



### అమ్మో కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలానా.?


చర్లపల్లిలో రహదారిపై ఇంటి నెంబర్ 2-10-24,25 అక్రమంగా నిర్మించిన భవనంపై అధికారులు రెండుసార్లు సీజ్ చేసినట్లు తెలిపారు. వాస్తవానికి అది కేవలం పైపై చర్యగానే మిగిలిందని తిరిగి యధావిధిగా నిర్మాణం జరుగుతుంటే ఒక్క అధికారి కూడా ఇటువైపు చూడకపోవడం వెనుక మామూలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.

భవనం పూర్తిగా కూల్చివేయాల్సిన చోట కొన్ని గోడలకు చిన్న రంధ్రాలు వేసి వదిలివేయడం, కిటికీలు తీయడం మాత్రమే తొలగించి, మిగతా నిర్మాణాన్ని అలాగే వదిలేయడం అధికారుల నిజమైన అవినీతి ఉద్దేశ్యం తెలిసిందని స్థానికులు పేర్కొంటున్నారు. అనేక పత్రికల్లో వరుస కథనాలు వెలువడిన తర్వాతే అధికారులు కదిలారని అదేవిధంగా హై కోర్టులో కంటెంట్ పిటిషన్ పై విచారణ ఉండడంతో తప్పని పరిస్థితుల్లో తూతూ మంత్రంగా కూల్చినట్లు ప్రజలు చెబుతున్నారు. అయితే హైకోర్టులో ఉన్న ఈ అక్రమ నిర్మాణానికి అసెస్మెంట్ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి అక్రమ నిర్మాణానికి ఇలా అసెస్మెంట్ చేశారో అవినీతి అధికారులకే తెలియాలి. మామూళు తీసుకున్నాకే ఈ విధంగా తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు అంటూ స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి పెచ్చరిల్లిందని, మున్సిపల్ నియమ నిబంధనలు కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన సెక్షన్ ఆఫీసర్ తుల్జాసింగ్ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన కాప్రా సర్కిల్ కు వచ్చినప్పటినుండి భారీగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ లంచాలే పరమ అవధిగా ఉద్యోగం చేస్తున్నట్లు, ప్రైవేటు వ్యక్తులను పెట్టుకొని మరీ దోపిడీకి తెగబడ్డ తీరుపై తోటి ఉద్యోగులు సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. ఆయన అనుమతి లేకుండా ఏ ఒక్క అక్రమ నిర్మాణం కూడా జరగవని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవైపు పేదలు ఇల్లు నిర్మిస్తే చిన్నపాటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ, మరోవైపు భారీ అక్రమ నిర్మాణాలపై మౌనం వహించడం అధికారుల ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపుతోందిని స్థానికులు పేర్కొంటున్నారు. జోనల్ కమిషనర్ స్థాయిలో ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై స్పందించకపోవడం కూడా విమర్శలకు తావిస్తోంది.




### అధికారుల అవినీతి తగ్గేనా.?

కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలపై వస్తున్న ఆరోపణల్లో జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ఎం ఎం సి కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి కఠినంగా వ్యవహరించాలని



చర్లపల్లిలో జరిగిన ఈ అక్రమ నిర్మాణమే ఒక ఉదాహరణ మాత్రమే. పట్టణ అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమాలను అడ్డుకోవాలంటే అధికారుల నిజాయితీ కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరం. లేదంటే ప్రభుత్వ ఉద్యోగం కంటే అవినీతికే అధికారుల ప్రాధాన్యత అన్న ప్రజల అభిప్రాయం మరింత బలపడే ప్రమాదం ఉంది. కాబట్టి కమిషనర్ కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇజ్రాయెల్‌కు చెందిన నౌకపై దాడి చేశాం

**- ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రకటన**



**టెహ్రాన్** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా అలుముకున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్‌కు చెందిన ఓ వాణిజ్య నౌకపై డ్రోన్‌తో దాడి చేసి ధ్వంసం చేశామని ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) శనివారం ప్రకటించింది. దీనికి ప్రతిగా టెహ్రాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై వైమానిక దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) వెల్లడించింది. బహ్రెయిన్‌లోని ఖలీఫా బిన్ సల్మాన్ పోర్టులో ఉన్న 'ఎంఎస్ సీ ఇషికా' అనే వాణిజ్య నౌకను తమ శక్తివంతమైన ప్రక్షేపకాలతో లక్ష్యంగా చేసుకున్నామని ఐఆర్జీసీ నేవీ తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై చేపట్టిన దాడుల్లో ఇది 95వ వేవ్ అని పేర్కొంది.మరోవైపు, ఇజ్రాయెల్ సైన్యం టెహ్రాన్‌లోని పలు కీలక ప్రాంతాలపై విరుచుకుపడింది. నిఘా సమాచారం ఆధారంగా ఇరాన్ క్షిపణి నిల్వ కేంద్రాలు, ఆయుధ పరిశోధన-అభివృద్ధి కేంద్రాలు, ఇతర సైనిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ దాడులపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.ఇదిలా ఉండగా, ఇరాన్‌లోని ఖుజెస్థాన్ ప్రావిన్స్‌లో ఉన్న పలు పెట్రోకెమికల్ కంపెనీలపై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు జరిపినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఈ ఘటనలో కనీసం ఐదుగురు గాయపడ్డారని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇటీవలే ఇరాన్ తమ గగనతలంలోకి ప్రవేశించిన రెండు అమెరికా ఎఫ్-15 యుద్ధ విమానాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 28న ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీని అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేసి హతమార్చినప్పటి నుంచి ఈ దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది


**- ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం**




న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హార్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల వల్ల హార్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి."ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి" అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హార్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొన్నాం

**- మన దేశంలో ఆశావాద వాతావరణం కనిపిస్తుందన్న జైశంకర్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇతర దేశాల నుంచి మాత్రమే కాకుండా, అంతర్గతంగా ఎదురైన సవాళ్లను భారత్ విజయవంతంగా ఎదుర్కొందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. వివిధ రూపాల్లో ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లు భారత్ సామర్థ్యాలను పరీక్షిస్తూనే ఉన్నాయని అన్నారు. ఐఐఎం రాయ్‌పూర్‌లో జరిగిన స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భారత్ ఇతర దేశాలతో పాటు అంతర్గతంగా సవాళ్లు ఎదుర్కొంటోందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్త ఒడిదుడుకుల నుంచి భారత్ దృఢంగా బయటపడిందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను అంగీకరించడంలో కొన్ని దేశాలు ఇబ్బందిపడుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలతో ఆ దేశాల్లో వస్తోన్న మార్పులతో ప్రపంచక్రమం మారుతోందని అన్నారు. సరికొత్త సాంకేతికతలు, సవాళ్లు ఈ పోటీ వాతావరణంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రోత్సహించాయని అన్నారు. ఎన్నో దేశాల్లో ఆశావాదం కొరవడిందని, కానీ మన దేశంలో మాత్రం అందుకు భిన్నంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఆశావాద వాతావరణమే కనిపించిందని, రానున్న పదేళ్లు కూడా అలాగే ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచంలో అతిపెద్ద ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటి అని గుర్తు చేశారు. ఇటీవల మన సామర్థ్యాలను పరీక్షించిన ఎన్నో షాక్‌ల నుంచి మనం విజయవంతంగా బయటపడ్డామని అన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588